ANDHRA JYOTI, Vijayawada. Regd No. 875. ★★★ Telephone: 1348.

చందారేట్లు

	సింగిల్ కాపీ	కొన్నకాపీ
	ఒ. కా.	ఒ. కా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మార్పులకు చిరునామా:
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12-8-63

ప్రాసెస్ బ్లాకులు
అల్బోన్, లైన్ బ్లాకులు సరాసరి చేసియివ్వగలము
చిరునామా: ప్రతి బిజినెస్ మేన్ కు: ఆంధ్రజ్యోతి పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 4 :: సంచిక 51 | విజయవాడ, ఆగస్టు 21, 1963 బుధవారం | 4 పేజీలు :: 7 నయాపైసలు

బొంబాయి పరిశ్రమలలో, నౌకాశ్రయంలో పనుల బంద్

మజ్దూర్ కార్యాచరణ సమితి విజ్ఞప్తిని పురస్కరించుకొని కార్మికుల సమ్మె

ఆస్పత్రులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు మాత్రమే మామూలుగా పనిచేస్తున్నట్టు వార్త

బొంబాయి, ఆగస్టు 20—

బొంబాయి నగరంలో కార్యకలాపాలను స్తంభింప చేయవలసిందిగా కోరుతూ బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి విజ్ఞప్తి పురస్కరించుకొని పరిశ్రమలలోను, ఇతర రంగాలలోను కార్మికులు నేడు సమ్మె చేసినట్టు వివిధ ప్రాంతాలనుంచి వార్తలు చేరినవి.

నగరంలో దుకాణాలు, హోటళ్ళు, అత్యవసర సేవలు, ఫ్యాక్టరీలు, వర్క్‌షాపులు మొత్తం 61 నూలు వస్త్రాల మిల్లులలో అధికభాగం, 39 సిల్కు మిల్లులు నేడు మూసివేయబడినవి. ఈ ఫ్యాక్టరీలలో మొదటి షిఫ్టు కార్మికులు పనిలోనికి హాజరు కాలేదు.

బ్యాంకింగ్ సంస్థల ఉద్యోగులలో నూటికి 75 మంది. వ్యాపార సంస్థలలో పెక్కుమంది ఉద్యోగులు నేడు పనికిహాజరు కాలేదని తెలుస్తున్నది.

వందమంది అరెస్టు

నేటి మధ్యాహ్నం 12 గంటల వరకు వందమందిని పోలీసులు నిర్బంధించినట్టు పోలీసులు తెలియజేశారు.

ఫ్యాక్టరీ ప్రాంతాలలో రాళ్ళు విసిరిన సంఘటన మినహా మొత్తంమీద సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నది.

గత ఆరు సంవత్సరాలలో బొంబాయిలో సాధారణ సమ్మె జరగడం ఇదే ప్రథమం. అంతకు ముందు అప్పటి ద్విభాషా బొంబాయి రాష్ట్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఆరోపిస్తూ 1958 జూలై 25 న తేదీన సాధారణ సమ్మె జరిగింది.

నేటి ఉదయం పది గంటలకు భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ మొత్తం 61 నూలు మిల్లులలోను రెండు తప్ప మిగిలినవి మామూలుగా పని చేయగలవని చెప్పారు. నూలుమిల్లులలో ఉన్న మొత్తం రెండులక్షల ఇరవై అయిదువేలలో ఎక్కువమంది తమ కార్మికసంఘానికి చెందిన వారని ఆ ప్రతినిధి చెప్పారు.

రిజర్వుబ్యాంకినిబ్బంది పూర్తిగా హాజరైనారని, స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియాలో మాత్రం పర్యవేక్షక సిబ్బంది, గుమస్తాలలో నూటికి 20 వంతులమంది పనికి హాజరైనారని తెలుస్తున్నది.

ఇన్‌కమ్‌టాక్స్, ఆలిండియా రేడియో, కస్టమ్స్‌లాంటి కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు మామూలుగానే పని చేసినవి.

ఈ సమ్మెను కామ్రేడ్ బలపరుస్తున్న మావో కమ్యూనిస్టుల ఆధీనంలో ఉన్న ఆలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నేడు ప్రకటించింది.

హింద్ మజ్దూర్ సభ కార్యదర్శి అభినందనలు

బొంబాయిలో క్రమశిక్షణతో, శాంతియుతంగా సమ్మె చేస్తున్నందుకు లక్షలాది కార్మికులను, దుకాణాలలో ఉద్యోగులను, అభినందిస్తూ హింద్ మజ్దూర్ పంచాయత్ (సోషలిస్టు)సంయుక్త కార్యదర్శి శ్రీ తులసి బోడా నేడొక ప్రకటన చేశారు.

శ్రీ ఎస్. ఎ. డాంగే ప్రకటన

ఈ సాధారణ సమ్మెలో కార్మికులు, ప్రజలు ప్రదర్శించిన అపూర్వమైన సమైక్యం, వర్గదృక్పథం మొత్తందేశానికే మార్గదర్శకం కాగలదని ఎ.ఐ.టి.యు.సి. కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీఎస్.ఎ. డాంగే నేడొక ప్రకటనలో ప్రశంసించారు.

క్రమశిక్షణ సంఘటిత పద్ధతిలో ఈ రోజు అత్యంతప్రధానమైనదని, ఇది మరికొన్ని విజయాలకు దారి తీయగలదని ఆయన తన ప్రకటనలో ఉద్ఘాటించారు.

ఆహారధాన్యాలు, తదితర నిత్య జీవితావసర వస్తువుల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనకపోయినా, బ్యాంకులను జాతీయం చేయకపోయినా, శ్రామిక వర్గం పన్నులను తగ్గించని పక్షంలో దేశవ్యాప్తంగా ఈ విధంగానే ప్రజలు తమ నిరసనను తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు.

అనుపత్రులు, ప్రసూతి గృహాలు, చికిత్సా కేంద్రాలు మామూలుగానే పనిచేస్తున్నవి. హోటళ్ళలో నూటికి 80వంతులు, దుకాణాలలో నూటికి 85 నుంచి 90 వంతుల వరకు తెరచివున్నాయి. మిగిలినవి కూడా సాయంత్రం లోగా తెరవవచ్చు.

పోర్టుట్రస్టు పడ్డుషావు. రైల్వేగూడ్సు డిపోలుకూడా మామూలుగానే పనిచేస్తున్నవి.

ఫిలిం స్టుడియోలకు, సినిమా పరిశ్రమకు సంబంధించినంతవరకు కొంతమంది జూనియర్ ఆర్టిస్టులతో పాటు పదివేలమంది పనులకు హాజరుకాలేదు.

బొంబాయి కార్మికుల సమ్మె

ముఖ్యమంత్రితో సోషలిస్టుపార్టీ నాయకుని చర్చల వైఫల్యం

గొంతాణా, ఆగస్టు 20— బొంబాయి మునిసిపల్ కార్మికుల సమ్మె విషయమై ఒక పరిష్కారాన్ని సాధించే నిమిత్తం నిన్న ఇక్కడ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నమ్‌వార్, సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ్ సింగ్‌ల మధ్య జరిగిన చర్చలలో ఎట్టి పరిష్కార మార్గం కాన రాలేదు.

తమ కడుపుతత్వం పెంచవలసిందిగా 80 వేలమంది మునిసిపల్ కార్మికులు గత ఎనిమిది రోజులుగా చేస్తున్న సమ్మెకు సానుభూతి తెలియజేయాలని అయన పేర్కొన్నారు.

అనుపత్రులు, ప్రసూతి గృహాలు, చికిత్సా కేంద్రాలు మామూలుగానే పనిచేస్తున్నవి. హోటళ్ళలో నూటికి 80వంతులు, దుకాణాలలో నూటికి 85 నుంచి 90 వంతుల వరకు తెరచివున్నాయి. మిగిలినవి కూడా సాయంత్రం లోగా తెరవవచ్చు.

పోర్టుట్రస్టు పడ్డుషావు. రైల్వేగూడ్సు డిపోలుకూడా మామూలుగానే పనిచేస్తున్నవి.

ఫిలిం స్టుడియోలకు, సినిమా పరిశ్రమకు సంబంధించినంతవరకు కొంతమంది జూనియర్ ఆర్టిస్టులతో పాటు పదివేలమంది పనులకు హాజరుకాలేదు.

[మిగతా 2 వ పేజీలో]



సంయుక్త వైమానిక విన్యాసాల కోసం అమెరికా నుంచి వచ్చిన రాడార్, తదితర పరికరాలను విమానాల నుంచి దిగుమతి చేస్తున్నప్పటి చిత్రం

స్థిర సంకల్పంతో కృషిచేసి జాతి సమర్థతను పెంపొందించండి

శ్రీ కామరాజ్ పథకం

అనుసరణకు పశ్చిమ బెంగాల్‌లో ఎక్కువ అవకాశాలు లేవని శ్రీ సేన్ వివరణ

కలకత్తా, ఆగస్టు 20— శ్రీ కామరాజ్ పథకాన్ని పశ్చిమ బెంగాల్‌లో అనుసరించడానికి చాల తక్కువ అవకాశాలు మాత్రమే కలవని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ పటిష్ఠంగానే వున్నదని అందువేత అదనంగా ప్రచారం నిమిత్తం ప్రముఖులను ప్రవేశపెట్టే అవసరం అంతగాలేదని. దేశంలోని ఇతర రాష్ట్రాలలోవలెనే పశ్చిమ బెంగాల్ మంత్రులు కూడా రాజీనామాలు సమర్పించినప్పటికి ఒక రిద్దరు మంత్రులు తమ పదవులను విడిచిపెట్టడానికి అభ్యంతరంవుండదని పేర్కొన్నారు.

బీహార్‌లో ఈ సంవత్సరం ఇంతవరకు మశూచివల్ల 1,327 మంది మరణించారని పాట్నావార్త.

అక్రమ లాభార్జనకు యత్నించిన వర్తకులు

రక్షణ నిబంధనలప్రకారం తగు చర్యలు తీసికొన్నట్టు లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

సప్లయిలు సరిగా లేని పరిస్థితులను అవకాశంగా తీసికొని లాభార్జనకు యత్నించిన ఆహార ధాన్యాల వర్తకులపై చర్యలను తీసికొనడానికి రక్షణ నిబంధనలను ప్రభుత్వం ఉపయోగించిందని లోకసభలో నేడు ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటించారు.

అంతకు ముందు ఉపమంత్రి శ్రీ ఛాగన్ భూమ్లాడుతూ, వంపు విద్రోహ చర్యలు జరిపిన వర్తకులపై చర్యలను తీసుకొనడానికి రక్షణ నిబంధనలను ఉపయోగించవలసిందిగా రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం కోరినట్టు తెలియజేశారు.

ఈ లక్ష్యం కోసం రక్షణ నిబంధనలను ఉపయోగించిన సందర్భాలు కలవా అని శ్రీ హోమీదాజీ ప్రశ్నించారు.

శ్రీ పాటిల్ సమాధానమిస్తూ, ప్రభుత్వం నిర్ణయించిన ధరలను అమలుపరచనందుకు పదలాది వర్తకులను అరెస్టు చేశారని చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో బియ్యం కొరతపై సభ్యులు అడిగిన పెక్కు ప్రశ్నలకు శ్రీ పాటిల్ సమాధానమిస్తూ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి నూతన ప్రకారం తాము బియ్యం సరఫరా చేస్తున్నామని. నేపాల్‌నుంచి బియ్యం దిగుమతి చేయడంతో ఇటీవల పరిస్థితి మెరుగుపడిందని. అమెరికా నుంచి బార్మానుంచి బియ్యం దిగుమతి కాగానే అదనం పశ్చిమ బెంగాల్‌కు దాదాపు మళ్ళింపగలమని తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో బియ్యం ధర నిలకడగా వున్నదని. ఒరిస్సాలోనే కాక పశ్చిమ బెంగాల్‌లో కూడా కొన్ని ప్రాంతాలలో తగ్గుదల కనిపించిందని శ్రీ ఛాగన్ చెప్పారు.

అస్సాంకు కావలసినంత బియ్యం సరఫరా చేశామని. కేరళలో కూడా కిందటి సంవత్సరంలోకంటె ఈ ఏడాదిలో బియ్యం ధరలు తక్కువగా వున్నవని శ్రీ ఛాగన్ అన్నారు.

రక్షణ నిబంధనలు

హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20—వివిధ రాష్ట్రాలలో రక్షణ చట్టం నిబంధనలు అమలు జరుగుతున్న తీరుపై దర్యాప్తు జరపడానికి ప్రత్యేక సంఘాన్ని నియమించాలన్న ప్రతిపాదనను హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో తిరస్కరించారు.

శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ దేశంలో పరిస్థితి మెరుగైనందువల్ల రక్షణ చట్టం నిబంధనలను సడలించాలని కొంత మంది న్యాయవాదులైన సభ్యులు సూచించారని హోం మంత్రి తెలిపారు.

[మిగతా 5 వ కాలంలో]

చైనా, పాకిస్తాన్‌ల పట్ల ఇండియా విధానం

సందిగ్ధంగా వున్నట్టు ప్రతిపక్షం ఆరోపణ

అవిశ్వాసతీర్మానంపై లోకసభలో రెండవరోజుచర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

చైనా, పాకిస్తాన్‌ల పట్ల ప్రభుత్వం "సందిగ్ధ" "సర్దుబాటు" విధానాన్ని అవలంబిస్తున్నదని జనసంఘం నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేది నేడు లోకసభలో ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వంపై ఆచార్య కృపలానీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై రెండవ రోజు చర్చ సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు.

ప్రభుత్వంలో అవినీతి ప్రబలిందని, ఆహార రంగంలో సంక్షోభం ఏర్పడిందని, ప్రతిపక్షాలను అణచివేయడానికి భారత రక్షణ చట్టం నిబంధనలను వినియోగిస్తున్నారని శ్రీ త్రివేది ఆరోపించారు.

అంతకు ముందు జరిగిన చర్చలో కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సుభద్రా జోషి ప్రసంగిస్తూ, తాను డైరెక్టర్‌గావున్న గాంధీ ఆశ్రమ కార్యకర్తలపై పత్రికి తీసుకొనివచ్చి అమాయకులు ఉపఎన్నికలలో ఆచార్య కృపలానీకి తన తరపున ప్రచారం చేయించుకొన్నారని ఆరోపించారు.

తన తరపున ప్రచారం చేయవలసిందిగా తాను పత్రికి చేసినట్టు కనిపించే ఏ ఒక్క వ్యక్తి చెప్పినా తాను తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయగలనని ఆచార్య కృపలానీ సవాల్ చేశారు.

అఆశ్రమం ట్రస్టీలలో ఒకరైన ప్రధాని నెహ్రూ కోసం ఆ ఆశ్రమ కార్యకర్తలు అలహాబాద్ నియోజక వర్గంలో కూడా ప్రచారం చేశారని, ఇది ఆ ఆశ్రమమైన పక్షంలో ప్రధాని నెహ్రూ దానికి అధ్యంతరము తెలియజేసి వుండవలసిందని శ్రీ కృపలానీ అన్నారు.

రాజస్థాన్ హోంమంత్రి రాజీనామా

జైపూరు, ఆగస్టు 20—రాజస్థాన్ హోంమంత్రి శ్రీ మదురదాస్ మథుర్ తన రాజీనామా లేఖను నిన్న ప్రధానికి పంపినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు అగ్రనాయకులు పార్టీ కార్యక్రమాన్ని స్వీకరించాలన్న ఎ. ఐ. సి. సి. నిర్ణయాన్ని అనుసరించి ఆయన రాజీనామా చేశారు.

త్రిపుర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎర్షాద్ అలీ చౌధురి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అగర్తల వార్త.

హజారీబాగ్‌వద్ద యంత్రాల ఉత్పత్తి కర్మాగారం

స్థాపనకు సాహుజైన్ కంపెనీకి ఇచ్చిన లైసెన్సు రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 — బీహార్‌లోని హజారీబాగ్‌వద్ద సిమెంట్, కాగితం, ఎరువులు ఉత్పత్తిచేసే యంత్రాలు తయారు చేయడానికై ఒక ఫ్యాక్టరీ నిర్మాణానికి 1961 ఏప్రిల్‌లో కలకత్తాకు చెందిన సాహు జైన్ కంపెనీకి యిచ్చిన లైసెన్సును ప్రభుత్వం రద్దుచేసింది.

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో శ్రీ అర్జున అరోరా ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

వినియన్ బొన్ కమిషన్ నివేదికదృష్ట్యా ఈ లైసెన్సుమంజూరునిచ్చినదుకై ప్రభుత్వం పునఃపరిశీలన జరిపిందా? అని శ్రీ అరోరా ప్రశ్నించారు.

ప్రభుత్వం ఈ విషయాన్ని తిరిగి పరిశీలించినదని లైసెన్సు రద్దుచేయాలని నిర్ణయించిందని మంత్రి సమాధానం చెప్పారు.

ప్రభుత్వరంగంలో ఇటువంటి సంస్థ నెలకొల్పబడగలదా అని ప్రశ్నించగా, ఇతర పార్టీలు ఈ సంస్థను నెలకొల్పడానికి ముందుకు వస్తున్నవని, చివరకు ఎవరూ దీనిని నెలకొల్పడానికి ముందుకు రానట్టయితే, ప్రభుత్వ రంగంలో ఇది సార్యమా? అన్న విషయాన్ని గురించి అదనపు తప్పక పరిశీలించడం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

[8 వ కాలం తరువాయి]

కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయవలసిందిగా కోరుతూ ఇటలీ, కెనడా కమ్యూనిస్టు పార్టీలు పంపిన లేఖల ప్రతులను కొన్ని న్యాయవాదులు పంపులు పంపిన లేఖలను ఆయన సభ ముందు వుంచారు.

అయిదు లక్షల టన్నుల చక్కెర

రాగల మూడేండ్లలో నిల్వ చేయాలని తలపెట్టినట్టు శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20—కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్ కె. పాటిల్ నేడు లోకసభలో మాట్లాడుతూ, మూడు సంవత్సరాల కాలంలో అయిదు లక్షల టన్నుల చక్కెర నిల్వ చేయాలని తలపెట్టినట్టు వెల్లడించారు.

కొన్ని ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ, వచ్చే సంవత్సరంలో ఉత్పత్తి కాగలదని భావించబడుతున్న 33 లక్షల టన్నుల చక్కెరలో, అయిదు లక్షల టన్నుల చక్కెర ఎగుమతికి కేటాయించబడినవని, రెండు లక్షల టన్నులు నిల్వ చేస్తారని, మిగిలినది దేశంలో వినియోగపరాలకు ఉపయోగిస్తారని చెప్పారు.

చక్కెర నిల్వలు రూపొందించే పథకం ఇంకా ప్రాథమిక దశలోనేవున్నదని అంతకు ముందు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. సింది. శ్రీ యశపాల్‌సింగ్‌కు తెలియజేశారు.

ఈ పథకం ఆమోదించబడినా, చక్కెర కొరత కలిగే సమయాలలో అదుకొనడానికి తగిన స్థాయిలో నిల్వలు సేకరించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుందని తెలిపారు.

చెరకు ధర పెంపుదల సమస్యను గురించి కొందరు సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ పాటిల్ సమాధానం చెబుతూ, ఇటీవల ఆమోదించిన పథకాన్ని అనుసరించి చెరకు ఉత్పత్తిదారులకు మడుగుకు 6 నయాపైసలు అదనపు ధర లభిస్తుందని చెప్పారు.

చెరకు ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం ఇవ్వడానికై ప్రభుత్వం మరొక పథకాన్ని రూపొందిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ పథకాన్ని అనుసరించి చెరకు ఉత్పత్తిదారునికి మడుగుకు అదనంగా పావలా వరకు లభిస్తుందని ఆయన వివరించారు.

ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుదల

రాజమండ్రి, ఆగస్టు 20—గోదావరి నీటిమట్టం నేటి ఉదయం ధవళేశ్వరం ఆనకట్టవద్ద 12.2 అడుగులు వున్నది. నిన్నటి మట్టంకంటె ఇది 1.5 అడుగులు ఎక్కువ.

ఇక్కడ రైల్వే బ్రిడ్జి వద్ద నేటి ఉదయం నీటి మట్టం 57.9 అడుగులు వున్నది.

దుమ్ముగూడెం వద్ద నీటిమట్టం కొద్దిగా తగ్గినదని, భద్రాచలంవద్ద మాత్రం స్థిరంగా నిలిచి వున్నదని వార్తలు చేరినవి.

అస్సాం ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

ప్రతిపాదనకు స్పీకర్ అనుమతి

షిల్లాంగ్, ఆగస్టు 20 — విన్న అస్సాం రాష్ట్ర అసెంబ్లీలో పదకొండు మంది ప్రతిపక్ష సభ్యులు రాష్ట్ర మంత్రి మండలిపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ శ్రీ మహేంద్ర మోహన్ చౌదురి తర్వాత స్వీకరించారు.

ఈ తీర్మానాన్ని 18 మంది ప్రతిపక్ష సభ్యులు బలపరచారు.

ముఖ్య మంత్రి శ్రీ బి. పి. చాలిహాతో సంప్రదించిన అనంతరం తాను ఈ తీర్మానంపై చర్చకు తేదీని నిర్ణయింత గలనని స్పీకర్ చెప్పారు.

రాజస్థాన్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం

అయిదు అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదనకు అనుమతి

జైపూర్, ఆగస్టు 20—రాజస్థాన్ అసెంబ్లీ వర్షాకాల సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైంది.

రాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని ప్రకటించే అయిదు తీర్మానాలను ప్రతిపాదించడానికి కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలకు అనుమతి నివ్వడానికి నిశ్చయించారు.

తగినంత బలం లేని కారణంగా కమ్యూనిస్టు గ్రూప్ ప్రతిపాదించగోరిన అవిశ్వాస తీర్మానం అనుమతి పొందలేదు.

అవిశ్వాస తీర్మానాలను చర్చించడానికి తాను సంప్రతింపులు జరిపిన విమ్మట తేదీని నిర్ణయించగలనని స్పీకర్ శ్రీ రామనివాస్ మిర్ధా ప్రకటించారు.

కార్డు ఉత్పత్తి పెంపుదల

రాజ్యసభలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 — పార్లమెంటు సభ్యులకు, అధికారులకు అధిక ప్రాధాన్యత ప్రాతిపదికపై కార్డును ఇస్తున్నారని, ఐతే వాటిని తిరిగి విక్రయించే విషయంలో నిబంధనలలో మార్పుచేయడం జరిగిందని, నాలుగు సంవత్సరాల తరువాత కాని వారు తిరిగి వాటిని విక్రయించరాదని నేడు రాజ్యసభలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

శ్రీ ఎ. ఏం. తాలిక్కి ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ పార్లమెంటు సభ్యులకు ఇచ్చే ప్రత్యేకతలో కొంతభాగం మాజీ గవర్నర్లకు కూడా చూపబడుతుందని ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యులకు వాయిదాల వద్దతిప్పే కార్డు ఇవ్వాలన్న సూచనను ఆయన తిరస్కరించారు.

కార్డు ఉత్పత్తి పెంపుదలకు ప్రభుత్వం వద్ద కార్యక్రమం కలదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

గూడ్సుబండి ప్రమాదంలో డ్రయివర్ దుర్మరణం

బర్ధ్వాన్, ఆగస్టు 20-ఇక్కడికి మమూడు 18 కిలోమీటర్ల దూరంలో తూర్పు రైల్వేలో వున్న ఖానా జంక్షన్‌లో నేటి తెల్లవారుజామున జరిగిన గూడ్సుబండి ప్రమాదంలో డ్రయివర్ మరణించినట్టు ఇక్కడికి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

ఆ జంక్షన్‌లో రెండు గూడ్సు రైళ్లు ప్రయాణం చేస్తున్నవని అందులో ఒకటి పట్టాలను తప్పి రెండవదానిలో దీకొన్నదని. మొదటి గూడ్సు బండి డ్రయివర్ మరణించాడని. దానికి చెందిన నాలుగు వ్యాగన్‌లు బోల్తాపడినవని ఈ వార్తలు తెల్పుతున్నవి.

సోషలిస్టు సభ్యునిచే స్పీకర్ ఉత్తర్వు ధిక్కరణ

లోకసభనుంచి శ్రీ బాగ్రి బహిష్కరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

సభాధ్యక్షుని ఉత్తర్వులను ఉల్లంఘించి, సభా కార్యక్రమాలకు పదే పదే అంతరాయం కలిగించినందుకు సభనుంచి వెళ్ళిపోవలసిందిగా సోషలిస్టు సభ్యుడు శ్రీ బాగ్రిని నేడు డిప్యూటీ స్పీకర్ ఆదేశించారు.

డిప్యూటీ స్పీకర్ ఆదేశాన్ని కూడా మన్నించకుండా శ్రీ బాగ్రి తన సీటులోనే కూర్చున్నారు. డాక్టర్ రామమనోహర్ లోహియా స్పీకర్ ఆదేశాన్ని ఆయనచే ఒప్పించి, స్వయంగా తాను ఆయనను సభ వెలుపలికి తీసుకొని వెళ్ళారు.

బొంబాయి సమ్మెపై కమ్యూనిస్టులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై చర్చ జరగాలని ప్రతిపక్షాల సభ్యులు మరొకసారి పట్టుపట్టి చేశారు. ఈ తీర్మానానికి అంతకు ముందు డిప్యూటీ స్పీకర్ అనుమతించలేదు.

సమ్మెపై అధికార ప్రకటన సభ వారికి సంతృప్తికరంగా లేనిపక్షంలో ఈ వాయిదా తీర్మానాన్ని గురించి పరిశీలించగలమని స్పీకర్ నిన్న హామీ ఇచ్చారని ప్రతిపక్షాల వారు చెప్పారు.

రేపు కార్మికుల సమ్మె సానుభూతి సమ్మె మాత్రమేనని. అందువల్ల ఆ తీర్మానాన్ని తాను అనుమతించడంలేదని డిప్యూటీ స్పీకర్ చెప్పారు.

తర్వాత 20 నిముషాలపాటు కాంగ్రెస్ ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

కమ్యూనిస్టుల వాయిదా తీర్మానాన్ని చర్చకు అనుమతించరాదన్న తన నిర్ణయాన్ని ధ్రువపరచుకొన్నానని నేటి సాయంత్రం డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు.

రికార్డులను తాను పరిశీలించానని బొంబాయి సమ్మెపై ఆదే విధమైన తీర్మానం విషయంలో స్పీకర్ నిన్న తన రూలింగ్‌ను ధ్రువపరచినట్టు అ రికార్డుల ద్వారా తనకున్నట్టమైనదని ఆయన అన్నారు.

సమ్మెను గురించి సమాచారాన్ని సభ్యులు తెలుసుకొనవచ్చునని, అట్టి సమాచారాన్ని తెలుసుకొనగోరే సభ్యులు అవిశ్వాస తీర్మానంపై చర్చలో దాన్ని గురించి ప్రస్తావించవచ్చునని డిప్యూటీ స్పీకర్ చెప్పారు.

1963 ఆగస్టు 21 బుధవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ విదియ
విదియ : సా॥ 1-42
పుష్య : సా॥ 10-44
వర్జ్యం: సా॥ 6-28 నుంచి 8-09 వరకు

1963 ఆగస్టు 22 గురువారం
శ్రీశోభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ తదియ
తదియ : సా॥ 2-47
ఉత్తర : సా॥ 12-25
వర్జ్యం: రా॥ 9-35 నుంచి 11.20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

వైమానిక శిక్షణ

ఇండియా వైమానిక బలాన్ని పెంపొందించవలసిన అవసరం వున్నదా, లేదా? అట్టి అవసరం వుంటే, అది సాధ్యమైనంత శీఘ్రంగా జరగవలసిన ఆవశ్యకత కలదా, లేదా?

ఇప్పటిలో చైనా ఇండియాపై తిరిగి దండయాత్ర చేస్తుందా, లేదా అనే ప్రశ్నపై వివిధాభిప్రాయాలు వినవస్తున్నాయి. చైనా ఇంతలో అట్టి దుస్సాహసానికి ఒడిగట్టబోదని మన దేశంలోను, విదేశాలలోను కూడా కొందరు అభిప్రాయపడుతున్నారు.

ఈ అంచనాతో భారత ప్రభుత్వం ఏకీభవించడం లేదు. క్షణంలోనైనా చైనా తిరిగి దాడి చేసే ప్రమాదం కలదని అది అభిప్రాయపడుతున్నది. మన ఉత్తరపు సరిహద్దుల వెంబడి చైనా తన సేనలను క్రిందటి అక్టోబరుతోకంటె అధికంగా సమీకరించింది. ఇటీవల ప్రధాని నెహ్రూ లోకసభలో ప్రకటించిన ప్రకారం చైనా తనకు తానుగా ఏర్పరచిన నిస్సైనిక మండలంలో సయితం సైనిక స్థావరాలను నెలకొల్పింది. సరిహద్దు పొడవున ఫిరంగి స్థావరాలను, భూగర్భంలో టెలిఫోన్ మార్గాలను, కందకాలను నిర్మిస్తున్నది. విమానాశ్రయాలను, రోడ్లను నిర్మిస్తున్నది. వారి సేనలు అంతకంతకు మన సరిహద్దుకు చేరువౌతున్నవి. వారి విమానాలు మన గగన పరిధిని తరచుగా అతిక్రమిస్తున్నవి.

ఈ సైనిక సన్నాహాలు చేయడంలో చైనా అంతర్యం ఏమిటి? తమ కనుకూలమైన అదనులో తిరిగి దాడి చేయడమా? లేక, సరిహద్దులలో ఉద్రిక్తత సడలకుండా ఇండియాను నిరంతరాయంగా కవ్వించడమా? తమ సైనిక శక్తి సమీకరణ ద్వారా ఇండియాను బెదరించి తమ షరతులపై చర్చలకు ఒప్పించడమా?

వీటిలో ఏది చైనా అసలు ఉద్దేశమన్నది మనకు అప్రస్తుతం. చైనా మన సరిహద్దులలో సైనిక సన్నాహాలను తీవ్రంగా, చురుకుగా జరుపుతున్న దన్నదే మనకు ప్రస్తుతాంశం. అది ఇప్పటిలో మన పై దాడి చేయవచ్చు, చేయకపోవచ్చు; కాని మన జాగ్రతలో మనం వుండాలన్నదే మనం కోరదగింది.

ఈ కారణం చేతనే మనం అనేక విధాలుగా మన రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసుకొంటున్నాము. మన విదేశాంగ విధానంలోని మౌలిక సూత్రాలకు భంగం కలగని విధంగా ఇతర దేశాలనుంచి ఆయుధ సామగ్రి సహాయాన్ని స్వీకరిస్తున్నాము. మన అలీన విధానానికి, స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగే విధంగా ఎవరే సహాయ కార్యక్రమాన్ని సూచించినా దాన్ని తిరస్కరిస్తున్నాము.

అమెరికా, బ్రిటన్‌లతో కలసి వైమానిక శిక్షణ విన్యాసాలు జరపాలని మనం చేసుకొన్న ఒడంబడిక ఈ ప్రధాన సూత్రానికి అనుగుణమైనదే. మన ఉత్తరపు సరిహద్దుల రక్షణకు రేడార్ పరికరాలను నెలకొల్పడం అవసరం. వాటిని మన కివ్వడానికి అమెరికా, బ్రిటన్‌లు అంగీకరించాయి. వాటిని ఉపయోగించడంలో మన వైమానిక దళానికి శిక్షణ నివ్వడానికి సయితం అవి సమ్మతించాయి. అయితే ఆ శిక్షణ పొందడానికి శబ్దవేగాన్ని మించి ఎత్తుగా ఎగరగల యుద్ధ విమానాలు అవసరం. అవి మనకు సమకూడేవరకు రేడార్ శిక్షణ కార్యక్రమం ఆగిపోకుండా, తాత్కాలికంగా తమ యుద్ధ విమానాలను మన కివ్వడానికి అమెరికా, బ్రిటన్‌లు అంగీకరించాయి. వాటి ద్వారా మన వైమానికులు శిక్షణ పొందుతారు.

ఇది మన అలీన విధానానికి, స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరమా? పాశ్చాత్య రాజ్యాల విమానాలు మన దేశంలో శాశ్వతంగా తిష్ఠ వేయబోవడంలేదు. మన దేశ రక్షణ బాధ్యతను అవి స్వీకరించడం లేదు. మన వైమానికులకు శిక్షణ గరపడానికి, శిక్షణ కాలంలో మాత్రమే అవి మన దేశంలో వుంటాయి. ఈ శిక్షణ కాలంలో సయితం అవి భారత విమాన దళం ఆధ్వర్యంలోనే వుంటాయి. అయినప్పుడు అవి మన దేశంలో ప్రవేశించడం సయితం పనికిరాదని, అది మన అలీన విధానాన్ని ఉల్లంఘించడమేనని ప్రతిపక్షాలవారు కొందరు వాదించడం అర్థం లేనిదికాదా?

ఏమైనా, ఈసారి చైనా తిరిగి దురాక్రమణే జరిపితే అది ఉభయ దేశాల మధ్య పూర్తి యుద్ధానికే దారి తీయగలదు. ఆ యుద్ధంలో పదాతిబలమే కాక, విమాన దళం సయితం ప్రముఖ పాత్ర వహించక తప్పదు. ఆ పరిస్థితికి మనం నేటినుంచే సిద్ధపడవలదా? మన మౌలిక విధానానికి హాని రాని పద్ధతిలో మన నగరాలకు, రేవులకు, పరిశ్రమలకు, ప్రాజెక్టులకు వైమానిక రక్షణ కల్పించుకొనవలదా?

దక్షిణాది నగరాల మేయర్ల మహాసభ

26 న తిరువనంతపురంలో ఏర్పాటు

బెంగుళూరు, ఆగస్టు 20—దక్షిణాది నగరాలకు చెందిన మేయర్లు, పౌర సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలనుగురించి చర్చించే నిమిత్తం ఈ నెల 26 వ తేదీన తిరువనంతపురంలో సమావేశమవుతున్నట్లు తెలియవచ్చింది.

మద్రాసు మేయర్ శ్రీ జి కుచేలర్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, దక్షిణాది నగరాల మేయర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసినందువల్ల ఇది అఖిల భారత మేయర్ల మహాసభకు వ్యతిరేకమని ఎవరు భావించనవసరం లేదని చెప్పారు.

అఖిల భారత మేయర్ల మహాసభ తీర్మానాలను దక్షిణాది నగరాల మేయర్లు త్రోసివేయజాలరని, కాని అంతమాత్రంనేత వారి ఇబ్బందులు తగ్గనిపోగలవని భావించ వీలులేదని, అందుచేత దక్షిణ మండలం సమస్యలను చర్చించడానికి ఈ ప్రాంతంలోని మేయర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం అవసరమని భావించామని శ్రీ కుచేలర్ వివరించారు.

మలేసియా సమాఖ్య నిర్మాణం వాయిదా

కొత్త తేదీని నిర్ణయించనున్నట్టు మలయా ప్రధాని టుంకూ ప్రకటన

కౌలాలంపూర్, ఆగస్టు 20—మలేసియా నిర్మాణానికి తాము కొత్త తేదీని నిర్ణయించగలమని, ఆ రోజున మలేసియా అవతరణను ఏ శక్తి నిరోధించజాలదని మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నిన్న ప్రకటించారు.

మలేసియా సంస్థాపనకు రాజ్యాంగ యంత్రాంగాన్ని సమకూర్చే బిల్లుపై చర్చ సందర్భంలో పార్లమెంట్‌లో టుంకూ ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"ఐక్యరాజ్య సమితి కమిటీలు తమ పనిని పూర్తిచేస్తున్నాయి. అది పూర్తికాగానే తేదీని నిర్ణయిస్తాము. ఈ కొత్త తేదీని ఇక మార్చడం జరగబోదు. దేశం లోపలగాని, వెలుపలగాని ప్రతిఘటన ఎలా వున్నప్పటికీ ఈ విషయంలో వెనుకంజ వేయడం వుండదు."

మలేసియా నిర్మాణానికి ఆదిలో ఆగస్టు 31 వ తేదీని గడువుగా నిర్ణయించారు. కాని, ఇండోనీసియా ఒత్తిడి కారణంగా బోర్నియో ప్రజల అభిప్రాయాన్ని సమితి దళాలు సేకరించే వరకు మలేసియా అవతరణను వాయిదా వేయడానికి మలయా అంగీకరించింది.

మలేసియా నిర్మాణం వల్ల కొన్ని దేశాలతో చిక్కులను కొన్ని తెచ్చుకొనడం జరుగుతున్నదని ప్రతిపక్షం చేసిన విమర్శకు టుంకూ సమాధానమిస్తూ, ఫెడరేషన్ నిర్మాణోద్దేశం వంశోభ్ద వివారణమేనని చెప్పారు.

మలేసియా అవతరణ జరగకపోతే పెద్ద వంశోభాన్ని ఎదుర్కొనవలసిరాగలదని ఆయన హెచ్చరించారు.

సమితి దళాల కృషి: ఇండోనీసియా వైఖరి

జకర్తా, ఆగస్టు 20—సారవాక్, ఉత్తర బోర్నియోలలో మలేసియా నిర్మాణంపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న ఐక్యరాజ్య సమితి దళాలు చేయగల నిర్ణయాలను పరిశీలకుల సమన్వయ పరిష్కారం కొనంత వరకు ఇండోనీసియా తిరస్కరించగలదని విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నిన్న తెలియజేశారు.

ఉత్తర బోర్నియో ప్రాంతాలలో పరిశీలకుల సంఖ్యను పరిమితం చేయడం ద్వారా మనిలా శిఖరాగ్ర సమావేశం ఒప్పందాన్ని భగ్నం చేయడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని డాక్టర్ సుబాండ్రియో ఆరోపించారు.

మనిలా సమావేశంలో మలయా, ఇండోనీసియా, ఫిలిప్పీన్స్‌లు సమితి దళాలు చేయగల నిర్ణయాలను తమ దేశాలకు చెందిన పరిశీలకులు తప్పక చేయాలని అంగీకరించాయి.

పరిశీలకుల సమన్వయ పరిష్కారమయ్యే వరకు సమితి దళాలు తమ కార్యక్రమాన్ని ప్రారంభించజాలవని డాక్టర్ సుబాండ్రియో చెప్పారు.

మూడు దేశాలనుంచి నలుగురు చొప్పున పరిశీలకులు పార్లోనడానికి మాత్రమే అంగీకరించడం ద్వారా మనిలా ఒప్పందాన్ని భగ్నం చేయడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని అయన తెలిపారు.

30మంది పరిశీలకులను పంపాలని ఇండోనీసియా కోరుతున్నట్టు తెలుస్తున్నది.

గెరిల్లా దళంతో గూర్ఖా సైనికుల సంఘర్షణ

కుచింగ్, సారవాక్ ఆగస్టు 20—ఇండోనీసియాలో స్థావరాన్ని కలిగివున్న గెరిల్లా దళానికి, గూర్ఖా గస్తీ సైనికులకు మధ్య మొన్న తిరిగి సంఘర్షణ జరిగింది.

ఈ పోరాటంలో ఒక గెరిల్లా దళపోయినట్టు సైనికప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

కిందటి గురువారం నాడు తొలిసారిగా గూర్ఖా - గెరిల్లా సంఘర్షణ జరిగింది.

మలేసియా నిర్మాణంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనేవరకు సారవాక్‌లో మలేసియా ఉత్సవాలను రద్దు చేయగలరని ముఖ్యమంత్రి శ్రీ స్టీఫెన్ కాలాంగ్‌బింగ్‌ఖాన్ నిన్న చెప్పారు.

సారవాక్ ఇప్పటికే ఆగస్టు 31 ని తన స్వతంత్ర దినోత్సవంగా భావిస్తున్నదని శ్రీ సింగ్‌ఖాన్ తెలిపారు.

ఆగస్టు 31వ తేదీ తర్వాత రాజ్యాంగ రీత్యా సారవాక్ బ్రిటిష్ పరిపాలిత ప్రాంతంగానే ఉంటుంది. మలేసియా ఫెడరేషన్ నిర్మాణం జరిగినట్టు ప్రకటన జరిగేవరకు ప్రభుత్వాధికారాన్ని అప్పగించడం జరగదు. సారవాక్ గవర్నరు సర్ ఆలెగ్జాండర్ వాడెల్ లోగడ ప్రకటించిన విధంగా ఆగస్టు 31 వ తేదీన వైస్రాయగబోరని. సమితి దళంవారు తమ కార్యక్రమాన్ని పూర్తిచేసే వరకు అయన అధికారంలో వుంటారని తెలుస్తున్నది.

కృష్ణానది వరద మట్టం

విజయవాడ, ఆగస్టు 20—నేటి రాత్రి ఒంటి గంటకు విజయవాడ ఆనకట్టవద్ద కృష్ణ నీటిమట్టం 14.00 అడుగులు వుంది. రేపు ఉదయానికల్లా 14 అడుగులు దాటగల సూచన ఉన్నది.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

అలీన విధానంపై అభివృద్ధి నిరోధకుల దాడి అని టాస్ వార్తాసంస్థ విమర్శ

మాస్కో, ఆగస్టు 20—లోకసభలో నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారన్న వార్తను ప్రచురిస్తూ ఇండియాలో అభివృద్ధి నిరోధక పార్టీల ప్రధాని నెహ్రూ అనుసరిస్తున్న శాంతి, అలీన విధానాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మళ్లించడానికి యత్నిస్తున్నారని సోవియెట్ వార్తా సంస్థ టాస్ నిన్న విమర్శించింది.

అభివృద్ధి నిరోధక పార్టీలు—స్వతంత్ర జన సంఘం, హిందూ మహాసభ, భారతీయ సోషలిస్టులు — ప్రధాని నెహ్రూచే రాజీనామా చేయించి, దేశాన్ని ప్రమాదకరమైన పశ్చిమ రాజ్యాలలో సైనిక ఒప్పందాలలోకి తోయాలని యత్నిస్తున్నారని టాస్ పేర్కొన్నది.

అలీన విధానంపై వారు తమ విమర్శలను కేంద్రీకరించారని, అందుకు ప్రధానిని తమదారికి ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్నారని టాస్ పేర్కొన్నది. అభివృద్ధి నిరోధకులు పెద్దగా అరుస్తూ పార్లమెంటు మూమూల కార్యక్రమానికి అంతరాయం కలిగిస్తున్నారని ఆ వార్తా సంస్థ ఆరోపించింది.

అభివృద్ధి నిరోధకులు, గుత్తపెట్టుబడిదారుల కీలుబొమ్మలు పార్లమెంటులో 75 సంవత్సరాల వయస్సుగల ప్రధానిపై అవిశ్వాసం ప్రవేశపెట్టేస్తూ, ప్రభుత్వం రాజీనామా చేయాలని బహిరంగ ప్రకటనలు చేస్తున్నారని టాస్ పేర్కొన్నది.

ఆచార్య కృపలానీ బహిరంగంగా అలీన విధానాన్ని, ప్రజాశాంతి ఐక్యతైక్యతను గట్టిస్తున్నారని ఆ వార్తాసంస్థ న్యూఢిల్లీ విలేకరి పంపిన వార్తలో పేర్కొన్నారు.

భారత-పరిహద్దులలో వున్న యుద్ధ వాతావరణాన్ని విస్తృత పరచి, చైనాతో దౌత్య సంబంధాలను రద్దు చేసుకోవాలని, పశ్చిమ దేశాలనుంచి విస్తృతంగా సైనిక సహాయాన్ని స్వీకరించాలని అభివృద్ధి నిరోధక పార్టీలు వాంఛిస్తున్నవని టాస్ తెలియ జేసింది.

చైనా ప్రచారానికి లోనైన భారత యుద్ధ ఖైదీలు

తగు చర్యలు గైకొనగలమని రక్షణ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20—భారత సైనికులు యుద్ధఖైదీలుగా చైనాలోవున్నప్పుడు చైనావారు ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగించారని, ఈ ప్రచారప్రభావానికి లోనైన సైనికులను వేరుచేయడం లేదా వదలుల నుంచి తొలగించడంగాని చేయగలమని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

మొత్తంమీద చైనా ప్రచార ప్రభావం భారత సైనికులమీద పడలేదని ఆయన వివరించారు.

చైనావారి ఇండియా వ్యతిరేక ప్రచారంలో ఒక భాగంగా తమవల్ల అమర్యాదగా ప్రవర్తించినట్లు తిరిగివచ్చిన భారత సైనికులు కొంతమంది తెలియజేశారని చెప్పారు.

29 మంది భారత సైనికాధికారులను చైనా సరిహద్దులలో కవాతు చేయించకపోతే జెనీవా ఒప్పందానికి విరుద్ధమని పెకింగ్ వైఖరిపట్ల భారత ప్రభుత్వం విరసన తెలిపినదని చెప్పారు.

భారత పదాతి దళానికి చెందిన 3,521 మంది సైనికులను 66 మంది ఆఫీసర్లను అస్సామ్ రైఫిల్ దళానికి చెందిన 355 మంది సైనికులను చైనా తిరిగి అప్పగించినదని తెలిపారు.

చైనా ప్రభుత్వం తమ ఆదీనంలో భారత సైనికులు ఎక్కడ మిగిలి లేరని చెబుతున్నదని కాని 71 మంది సైనికుల జాడ తెలియరాలేదు

శాంటాక్రుజ్ విమానాశ్రయం

అగ్నిమాపక పరికరాలు తగినంతగా లేవని శ్రీ జె.ఆర్.డి. టాటా వివరణ

బొంబాయి, ఆగస్టు 20—ఇక్కడ శాంటాక్రుజ్ విమానాశ్రయంలోని అగ్నిమాపక పరికరాలు అంతర్జాతీయ విమానాశ్రయాలలోని సామగ్రికి తగిన ప్రమాణంలో లేవని ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ అధ్యక్షుడు శ్రీ జె ఆర్. డి. టాటా నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ టాటా ఇక్కడ నుంచి కలకత్తా బయలుదేరే ముందు పత్రికల వారితో మాట్లాడుతూ అత్యవసరమైన పరిస్థితి ఏర్పడినప్పుడు మన విమానాశ్రయాలలోని అగ్నిమాపక పరికరాలు అగ్నిని ఆర్పివేయడానికి సమర్థమైన స్థితిలో లేవని, ఇటీవల ఒక ప్రయాణీకుల విమానానికి అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఈ విషయం తెల్లమైనదని వివరించారు.

ఆగస్టు 19 వ తేదీన కొంతసేపు తర్వాత జరిగిన తర్వాత జిల్లా పోలీస్ శిక్షణ సదనం బిల్లును మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదించింది.

"విదేశ సహాయాన్ని తగ్గించడం తగదు"

అమెరికన్ కాంగ్రెస్‌కు మంత్రుల హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 20—ఇండియాలో స్థాపించదలచిన బొకారో ఉక్కు ఫ్యాక్టరీ వంటి ప్రాజెక్టులపై అమెరికా కాంగ్రెసు విధి నిషేధాలను అమలు పరచడానికి వీలుగా విదేశపు సహాయం బిల్లుకు సవరణ ప్రతిపాదించడానికి ప్రజా ప్రతినిధుల సభ రిపబ్లికన్ విధాన నిర్ణయ సంఘం నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

ఈ సవరణ ప్రకారం అయిదు కోట్ల డాలర్లు, అంతకంటె పైన అప్పును మంజూరు చేయవలసిన ప్రాజెక్టులకు ముందుగా కాంగ్రెస్ నుంచి అనుమతి పొందవలసి వుంటుందని కమిటీ ప్రతినిధి చెప్పారు.

ఒక వైపున పరిస్థితి ఇలా వుండగా రెండవ వైపున ప్రెసిడెంట్ కెనెడీ మంత్రివర్గంలో ఇద్దరు ప్రముఖులు విదేశ సహాయం మొత్తాన్ని మరింతగా తగ్గించిన పక్షంలో స్వేచ్ఛా ప్రపంచ భద్రతకేకాక అమెరికా భద్రతకు కూడా కాపాడుకొనలేనిస్థితి ఏర్పడవచ్చునని కాంగ్రెసును హెచ్చరించారు.

విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్, రక్షణ మంత్రి శ్రీ మెక్‌నమారా నిన్న ఒక సంయుక్త లేఖలో ప్రజా ప్రతినిధుల సభ సభ్యులకు ఈ హెచ్చరిక చేశారు.

ప్రెసిడెంట్ అదిలో 4 945 మిలియన్ డాలర్ల సొమ్మును కోరగా దాన్ని ఈవరకే 4,087 మిలియన్ డాలర్లకు తగ్గించారని వారు తమ లేఖలో పేర్కొన్నారు.

ఈ మొత్తాన్ని మరింతగా తగ్గించిన పక్షంలో స్వేచ్ఛా ప్రపంచానికేకాక అమెరికా భద్రతకుకూడా ముప్పు కలిగిందగల పరిస్థితులను ఎదుర్కొనడంలో ప్రెసిడెంట్ శక్తి సామర్థ్యాలు పరిమితం కాగలవని వారు తెలిపారు.

విదేశ సహాయానికి అమెరికా కాంగ్రెసు అనుమతి నివ్వడమంటే 1963-64వ సంవత్సరానికి విదేశపు సహాయం కింద ఇవ్వవలసిన సొమ్ము పరిమితిని నిర్ణయించడమన్న మాట. ఈ సొమ్మును తర్వాత మంజూరు చేయడానికి అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించవలసివుంటుంది.

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా 1000 మిలియన్ డాలర్ల మేరకు మాత్రమే సొమ్మును మంజూరు చేయడం జరుగుతున్నది. అంత అనుమతి పొందిన పూర్తి మొత్తాన్ని మంజూరు చేయడం లేదన్న మాట.

విదేశ సహాయానికి అనుమతినిచ్చే బిల్లుపై నేడు చర్చ ప్రారంభం కానున్నది. అయితే సొమ్మును మంజూరు చేయడానికి ఒక వారం పడుతుంది.

సెనేట్‌కూడా ఇట్టి బిల్లును ఆమోదించవలసి వుంటుంది.

"వాషింగ్టన్‌పోస్ట్" విజ్ఞప్తి

బొకారో ఉక్కు ఫ్యాక్టరీకి సహాయం చేసే విషయంలో ఆర్థిక అంశాలను సమగ్రంగా పరిశీలించక ముందే తొందరలేని నిర్ణయాన్ని తీసికొనవారని "వాషింగ్టన్ పోస్ట్" నేడు కాంగ్రెసును విజ్ఞప్తి చేసింది.

ఈ ఫ్యాక్టరీకి సహాయం చేసే సమస్య తీవ్రవరదకి ప్రతికూల నిర్ణయాన్ని తీసికొన్న నిక్సన్‌లో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా నేడు స్వేచ్ఛా ప్రపంచంలో సహకరిస్తున్న ఇండియా మైత్రిని కోల్పోవలసి రాగలదని ఈ పత్రిక తన సంపాదకీయంలో హెచ్చరించింది.

కమ్యూనిస్టు కూటంలో చైనా విచ్ఛిన్నకర పాత్ర

యుగోస్లావియా పర్యటన సందర్భంలో క్రుశ్చెవ్, టిటోలు చర్చించగలరట

ఇండియాపై పెకింగ్ దురాక్రమణ సమస్య కూడా చర్చనీయాంశం కాగలదని బెల్‌గ్రేడ్‌వర్గాల వెల్లడి

బెల్‌గ్రేడ్, ఆగస్టు 20—యుగోస్లావియాలో సోవియెట్ ప్రధాని క్రుశ్చెవ్ పర్యటన సందర్భంలో ఆయన ప్రెసిడెంట్ టిటోతో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చైనా "విచ్ఛిన్నకర పాత్ర" అంతర్జాతీయ సంబంధాలలో "దాని యుద్ధ పోకడలు" గురించి ప్రధానంగా చర్చించగలరని యుగోస్లావ్ విదేశాంగ శాఖ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

రష్యా, చైనాల మధ్య విభేదాలు గత రెండు మాసాలుగా సిద్ధాంత పరిధినుంచి ప్రభుత్వ స్థాయికి చేరుకొన్న విషయాన్ని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

విభేదాలను పరిష్కరించుకొని సామరస్యాన్ని సాధించడానికి ఇటలు అవివాదాలను నిస్పృహ పరచడానికి యత్నించడంలో చైనా ఉద్దేశాలను గురించి ఉభయ దేశాల అధినేతలు తప్పక చర్చించగలరని వారు తెలియజేశారు.

ఇండియా ఉత్తర సరిహద్దులలో చైనా దురాక్రమణ, చైనా, రష్యా సిద్ధాంత చర్చలు రద్దు అయిన వెంటనే భారత సరిహద్దులలో చైనా తన సేవలను కేంద్రీకరించడం వంటి సమస్యలను గురించికూడా వీరు చర్చించవచ్చునని యుగోస్లావియా విదేశాంగ వ్యవహారాల శాఖ ఉద్యోగులు పెక్కుమంది విశ్వసిస్తున్నారు.

ఇండియాపై చైనా దురాక్రమణ పిరాతి సీతమైనదని ఆ ఉద్యోగులు చెప్పారు.

తన పొరుగున వున్న అణ్వస్త్ర శత్రువైన అమెరికా సైనిక కూటంలో సభ్యురాలుగా వుంటున్న పాకిస్తాన్‌తో సహా - సరిహద్దుసమస్యలను పరిష్కరించుకొని ఇండియాతో తన వివాదాన్ని పరిష్కరించుకొనకపోవడంలో చైనా దురుద్దేశాలను మరింత స్పష్టమైన మలుపుగా అర్థం చేసుకొనగలరని యుగోస్లావియా అధికారులు చెప్పారు.

క్రియోనిలో ప్రధాని క్రుశ్చెవ్ తో ప్రెసిడెంట్ టిటో జరపనున్న చర్చలలో ఇండియాపై దురాక్రమణ జరపడంలో చైనా దురుద్దేశాలను గురించి చర్చించగలరని అభిజ్ఞవర్గాలవారు వెల్లడిచారు.

ఉన్నత స్థాయి చర్చలలో ప్రెసిడెంట్ టిటో చైనా దురాక్రమణను గట్టిగా అందించడమేగాకుండా ప్రపంచంలో అలీనరాజ్యాలకు పూర్తి సహాయం చేయవలసిన విధానాన్ని చైనా తిరిక్రింద విధానాదరదని క్రుశ్చెవ్‌ను అర్థించగలరనికూడా తెలుస్తున్నది.

భారత - చైనా సరిహద్దు వివాదంలో రష్యా ఇటీవల ఇండియావైపు మొగ్గుకున్న విషయాన్నికూడా యుగోస్లావియా వర్గాలు గుర్తించినవి.

చైనా కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను తిరస్కరించి సరిహద్దులో ఉద్రిక్తతను పెంచుకున్నందుకు బాహాటంగా దాన్ని అందిస్తూ ప్రావ్దాలో ప్రచురమంగా ఇటీవల వెలువడిన వ్యాసాలు సరిహద్దు వివాదంలో రష్యా తటస్థ విధానంనుంచి ఇండియా అనుకూల విధానాన్ని అనుసరిస్తున్నదనడానికి నిదర్శనం.

అఖిలజనీయమైన ఈ మార్పుకూడా చర్చలలో ప్రస్తావనకు రావచ్చునని అవర్గాలవారు పేర్కొన్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు తీసుకొనివరడానికి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలలో "ట్రాట్‌స్కీట్ వర్గాలను" సృష్టించడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలుకూడా ఈ సంభాషణలలో చర్చకు రావచ్చునని వారు వెల్లడించారు.

సోవియెట్ ప్రధాని ప్రస్తుత పర్యటన ఉభయ దేశాలమధ్య సంబంధాలు మరింత సంపుటితం కావడానికి తోడ్పడుతుందని యుగోస్లావియా అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

80 కోట్ల డాలర్ల విలువగల సరకులను పరస్పరంధిగుమతి చేసుకొనడానికి ఉద్దేశించిన యుగోస్లావ్-సోవియెట్ వర్తక ఒడంబడికను మరింత విస్తృత పరచడానికి ఈ పర్యటన దోహద మిస్తుగలదని వారు చెప్పారు.

యుగోస్లావియాకు రష్యా కానుక

మాస్కో, ఆగస్టు 20—యుగోస్లావియాలో ప్రధాని క్రుశ్చెవ్ పర్యటన సందర్భంలో ఇటీవల తీవ్ర భూకంపానికి గురియైన స్కోప్లెజ్ నగరంలో గృహ నిర్మాణానికి అవసరమయ్యే నున్నం తయారు చేయడానికి రష్యా, యుగోస్లావియాకు ఒక ఫ్యాక్టరీని బహూకరిస్తున్నది.

ఈ ఫ్యాక్టరీ ఏడాదికి 375 వేల మనవు టన్నుల నున్నం ఉత్పత్తి చేస్తుంది. ఈ మేరకు ఒక ఒప్పందాన్ని నిన్న ఇక్కడ సంతకాలు జరిగినవి.

అస్సాం వరదలలో 11 మంది దుర్మరణం

రాష్ట్ర రెవిన్యూమంత్రి ప్రకటన

షిల్లాంగ్, ఆగస్టు 29— అస్సామ్‌లో ఇటీవల సంభవించిన వరదలవల్ల వడకొండు మంది మరణించారని, 217 పశువులకు నష్టం సంభవించిందని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ సిద్దినాథ్‌శర్మ నిన్న శాసనసభలో ప్రకటించారు.

మరణించిన వడకొండు మందిలోను నాగాంగ్‌కు చెందినవారు అరుగురు జోర్హాట్‌కు చెందినవారు ముగ్గురు, సిబ్సాగర్‌కు చెందినవారు ఇద్దరు కలరని అయన తెలిపారు.

మొత్తం 1398 చదరపుమైళ్ళ వైశాల్యంగల ప్రాంతానికి, అయిదు లక్షల జనాభాకు తీవ్రనష్టం వాటిల్లినదన్నారు.

రాష్ట్రంలో మొత్తం 3,665 భవనాలు కూలిపోయినవని, 1 80,270 ఎకరాలు దెబ్బతిన్నవని తెలియజేశారు.

బ్రహ్మపుత్ర వరదలవల్ల కామరూప్ సమీపంలో బోర్హి వద్ద కరకట్టకు పెద్ద గండిపడిందని శ్రీ శర్మ తెలియజేశారు.

కోసీ నది కరకట్టకు గండ్లు

పాట్నా, ఆగస్టు 20 — నేపాల్‌లో దాల్వా, బనర్జులకు మధ్య కోసీ నది కరకట్టకు పెద్ద గండి పడినట్లు నిన్న ఇక్కడకు చేరిన సమాచారం ద్వారా తెలియ వచ్చింది.

మొన్న ఉదయం కరకట్టకు గండిపడి సాయంత్రానికి 200 అడుగుల మేర కూలిపోయింది.

అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకున్నందువల్ల పరిసర ప్రాంతాలకు వరద ప్రమాదం తప్పిపోయింది. ఈ గండి 600 అడుగులమేర పడినట్లు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ విద్యానాథ్ మెహతా తెలియజేశారు.

అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య

అధ్యక్షుని ఎన్నికకు రాష్ట్రంలో 22 వ తేదీన పోలింగ్

హైదరాబాద్, ఆగస్టు 20— వర్కింగ్ జర్నలిస్టుల భారతీయ సమాఖ్య అధ్యక్షపదవికి ఎన్నికలు దేశమంతటా ఆగస్టు 17 నుంచి 24 వ తేదీలమధ్య జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ ఇక్కడవున్న వర్కింగ్ జర్నలిస్టుల కార్యాలయంలో ఆగస్టు 22 వ తేదీన జరుగుతుందని ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ బి. వి. ఓఝా తెలియజేశారు.

అయితే వివిధ జిల్లాలలో వున్న యూనియన్ సభ్యుల సౌకర్యార్థం "పోస్టల్ బ్యాలట్" కూడా ఏర్పాటు చేశారు.

ఈ బ్యాలట్ పేపర్లను ఆగస్టు 22 వ తేదీలోగా మద్రాసులోని సెంట్రల్ రిటర్నింగ్ ఆఫీసరకు పంపవలసిందిగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈ అధ్యక్ష పదవికి శ్రీ ఎ. సి. జెకర్జీ, శ్రీ కారాచందీ గుప్తాలు పోటీ చేస్తున్నారు

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర జేబు దొంగల అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 20— డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామతంద్రయ్య గత ఆదివారం నాడు ఇక్కడ నికిందరాబాద్ రేస్ కోర్సులో దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర జేబు దొంగలను అరెస్టు చేశారు.

విద్యావంతులైన ఈ ఇరువురు జేబు దొంగలు మంచి దుస్తులు వేసుకొని రేసు కోర్సులో ఒక వ్యక్తి పర్సు అపహరిస్తుండగా పట్టుబడ్డారు.

బొంబాయిలో సమ్మె పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

భూతిగా దాదాపు 35 వేలమంది రేవు కార్మికులు, 17 వేల మంది టాక్సీడ్రైవర్లు నిన్న సమ్మె చేశారు.

నగర మునిసిపాలిటీ యాజమాన్యాన వున్న రవాణాసంస్థ ఉద్యోగులు 22 వేల మంది మునిసిపల్ కార్మికుల సమ్మెకు సానుభూతిగా గత మూడురోజుల నుంచి సమ్మె చేస్తున్నారు.

నిన్న నగలు ఇరవయైదుమ

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

లోకసభలో తొలిరోజు చర్చ వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

కేంద్ర ప్రభుత్వంపై ఆచార్య కృపలానీ నిన్న లోకసభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చైనా ప్రభుత్వంతో సంప్రతింపులకోసం ఇండియా నిరీక్షించరాదని అన్నారు.

(అవిశ్వాస తీర్మానంపై చర్చ వివరాలను అందివచ్చినట్లు నిన్నటే ప్రచురించాము. మరికొన్ని వివరాలను ఈ దిగువ పొందుపరుస్తున్నాము. —ఎడిటర్)

సరిహద్దు సమస్యనుగురించి ఆచార్య కృపలాని ప్రస్తావిస్తూ, చైనా ప్రభుత్వంతో సంప్రతింపుల కోసం మనం ఇంకెంత మాత్రం ఎదురు చూడకూడదని, వారి ప్రసక్తి లేకుండా మన పని మనం చేసికొనాలని పోవాలని అన్నారు.

ఈ సందర్భంలో చైనీయులు ఆక్రమించుకున్న భారత భూభాగాన్ని తిరిగి మనం స్వాధీనం చేసికొనాలని ఆయన సూచించారు.

భారత భూభాగంనుంచి శత్రువును తరిమివేయడానికి దేశ రక్షణ పాటవాన్ని పెంపొందించ జేసికొనడానికి న్యాయసమ్మతమైన షరతులపై విదేశాలనుంచి సైనిక, ఆర్థిక సహాయాన్ని పొందాలని ఆయన చెప్పారు

మూడు పంచవర్ష ప్రణాళికలను అచలు జరిపినప్పటికి ప్రజల స్థితి ఏమీ మెరుగునపడ లేదని, పేదలు నిరుపేదలు అవుతున్నట్లు అధికారులు కోటీశ్వరు లవుతున్నారని శ్రీయుతులు నెహ్రూ, దేబర్లే చెబుతున్నారని, అందువల్ల మన ప్రణాళికలలో ఏదో లోపం వున్నదని, వాటి అమలుకూడా లోన భూయిష్టంగా వున్నదని శ్రీ కృపలానీ అన్నారు

చైనా విషయంలో మొదటనుంచి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా విమర్శిస్తూ, పెకింగ్ ప్రభుత్వం ఆక్రమించుకొన్నప్పుడు, వారు శీల ఒప్పందాన్ని తుదుర్యుకొన్నప్పుడు ఇండియా భద్రతపైజరిపి అవలంబించలేదని చెప్పారు.

సంకటిల ఒప్పందంలో వున్నవి "అర్థరహితమైన అంశాలని" ఆయన పేర్కొన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని గురించి ప్రస్తావిస్తూ, దానిలోని అంశాలను తెలిసికొనకుండా సంతకం చేయడం, మరల దానిని తిరగదోడడాన్ని చూస్తే ఒక పెద్ద దేశంలోని ప్రభుత్వం ఎంత తక్కువగా పర్యవేక్షింపబడుతున్నదో వున్నదనుపిస్తుందని ఆయన అన్నారు.

సైనిక వ్యవహారాల విషయంలో సైన్యాధికారులతో సంప్రతింపకుండానే ఢిల్లీలో నిర్ణయాలు జరుగుతున్నవని, సీపా వెనుకటి లక్ష్యం గురించి దర్యాప్తు జరిపిన సంఘం నివేదిక అంశాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు.

కృపలానీ ప్రసంగంపై శ్రీ తిరుమలరావు విమర్శ

ఆచార్య కృపలానీ తనకు తానే ప్రాతినిధ్యం వహించుకొంటున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తిరుమలరావు (ఆంధ్ర) అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఇండియాకు అలీన విధానమే సరియైనదని అమెరికా అధ్యక్షునితో సహా పలువురు ప్రముఖులు అంగీకరిస్తున్నప్పటికి ఈ విధానాన్ని ఇండియా విడనాడాలని శ్రీ కృపలానీ చెప్పడం ఆశ్చర్యకరంగా వున్నదని అనుచు పేర్కొన్నారు.

ఇండియాపై చైనా దాడులాంగా దురాక్రమణ జరిపినదని, అంత మాత్రాన ఇండియా విదేశాంగ విధానం విఫలమైన దనడానికి విదర్శనాలు ఏవీ లేవని ఆయన చెప్పారు.

సంకటపర్వ ప్రణాళికలు, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధివల్ల స్వతంత్రపార్టీ అనుసరిస్తున్న వైఖరిని తాను అర్థం చేసుకొనలేక పోతున్నానని ఆయన అన్నారు.

కమ్యూనిస్టులు ఒక వైపు ప్రధాని నెహ్రూను ప్రశంసిస్తూనే, మరొక వైపు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారని ఇది లేదేతో పరిగెత్తుతూ వేట తుక్కెను ఉసికొల్పినట్టు వున్నదని ఆయన విమర్శించారు.

శ్రీ టంకర్ అలీ మీర్జా (ఆంధ్ర - కాంగ్రెస్) ప్రసంగిస్తూ కొన్ని విధానాల ప్రాతిపదికపై కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చినదని, ప్రస్తుతం ఆ విధానాలను కార్యక్రమాలను అమలు జరుపుతున్నదని అన్నారు.

అలీన విధానాన్ని సమర్థిస్తూ బోలివియా, అమెరికాలాంటి దేశాలు ఇండియా ఈ విధానాన్నే అనుసరించాలని కోరుతున్నవని ఆయన అన్నారు.

హిరేన్ ముఖర్జీ సూచన

అభివృద్ధి నిరోధకులయిన ఆహార, వ్యవసాయ, ఆర్థిక శాఖ మంత్రులను లాంగించి వేసి మంత్రి మండలిని పునర్వ్యవస్థీకరించాలని ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు సభ్యుడు బెంగాల్) సూచించారు.

ప్రభుత్వంలో మిక్కిలి పాడులకు మెరుగు లేకుండా చేసి, ప్రధాని నెహ్రూ ఆధ్వర్యంలో కట్టుబడి పోవాలని ఆయన కోరారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం విషయంలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని తొలగింపకపోయినట్లయితే ఆఫ్రో-ఆసియన్ దేశాలలోను, సోవియెట్ యూనియన్ మొదలైన సోషలిస్టు దేశాలలోను ఇండియా గౌరవ ప్రతిష్ఠలు దెబ్బతినగలవని ఆయన అన్నారు

ఆచార్య కృపలానీ తీర్మానంతో తాను ఏకీభవించలేనని, అయితే కేంద్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ జరగాలని అభివృద్ధి నిరోధకులైన కొందరు మంత్రులను తొలగించి వేయాలని ఆయన చెప్పారు.

సంయుక్త వైమానిక విన్యాసాలపై వధాని ప్రకటనను తాను వారికి తలేదు అయితే ఈ విన్యాసాల వల్ల అమెరికా, బ్రిటన్‌లు ఇండియాలోస్థావరాలను నెలకొల్పగలవేమోనని తమ పార్టీ ఆందోళన చెందుతున్నదని శ్రీ ముఖర్జీ తెలియజేశారు.

ఆహార, వ్యవసాయ, ఆర్థిక శాఖల మంత్రులను ఆయన తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ మురార్జీ అంటే వ్యక్తిగతంగా తనకు సదభిప్రాయమే వున్నదని కాని ఆర్థిక మంత్రి సోషలిస్టు సామాజిక వ్యవస్థ స్థాపనకు కృషి చేసే వ్యక్తికాదని అన్నారు.

చట్టా వ్యాపారం మామూలు పరిస్థితికి రావడానికి వీలుగా ప్రభుత్వం చట్టా వ్యాపారస్థులకు తోడ్పడ దానికి జీవితబీమా సంస్థ నిధులను వినియోగిస్తున్నదని ఆయన ఆరోపించారు.

విదేశీ పెట్రోల్ కంపెనీలను, బ్యాంకులను జాతీయం చేయడానికి బదులు ఆర్థిక మంత్రి ప్రజలపై పెట్రోల్ వస్తువుల భారాన్ని మోపుతున్నారని ఆయన విమర్శించారు.

అలీన విధానానికి శ్రీ జైన్ సమర్థన

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జైన్ అలీన విధానాన్ని సమర్థిస్తూ, స్వాతంత్ర్యం రాకపూర్వమే కాంగ్రెస్ ఈ విధానాన్ని రూపొందించినదని అన్నారు.

దేశంలో ఆర్థికాభివృద్ధి ఏమీ జరగలేదన్న ఆచార్య కృపలానీ ప్రకటన అర్థరహితమని, పంచవర్ష ప్రణాళికలద్వారా మనం అనేక విజయాలను సాధించామని ఆయన చెప్పారు.

మహాత్మాగాంధి తనకు చేసినట్టే రవలను శ్రీ కృపలానీ విస్మరించి వ్యవహరిస్తున్నారని సేఠ్ గోవిందదాస్ (కాంగ్రెస్ - మధ్యప్రదేశ్) ఆరోపించారు.

ప్రతిపక్షాల కార్యక్రమాలలో పాల్గొనడలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోనుంచి తప్పుకొంటే ప్రతిపక్షాలు అన్నీ ఏకమైనప్పటికి ప్రభుత్వాన్ని నిర్వహించలేవని ఆయన అన్నారు.

శ్రీ మసానీ ప్రసంగం

శ్రీ ఎం. ఆర్. మసానీ (స్వతంత్రపార్టీ-గుజరాత్) అవిశ్వాస తీర్మానాన్ని సమర్థిస్తూ సభలో ప్రభుత్వంపట్ల అసంతృప్తి పెచ్చు పెరిగినదని అన్నారు.

సోషలిజానికి అర్థం స్వాతంత్ర్యం సౌభాగ్యం, సమానత్వమయితే అనిద్దాంతంతో కాదు సూటికి నూరుపాళ్ళు ఏకీభవించగలనని అయితే ప్రభుత్వం తన లక్ష్యాలను గుర్తించలేకపోతున్నదని ఆయన ఆరోపించారు

సన్నకారు రైతు పరిస్థితి మెరుగునపడడం లేదని, మధ్యతరగతి ప్రజలు అధికధరలకు, ఆదికి సన్నులకు మధ్యనలిగి పోతున్నారని ఆయన చెప్పారు.

అయితే స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అధికారంలోవున్న రాజకీయ వేత్తలు, ఉన్నతాధికారులు, వాణిజ్యవేత్తలు బాగా పుంజుకొన్నారని తాను అన్నారు.

"ఇండియా మౌలిక విధానం మారబోదు"

లోకసభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—సంయుక్త వైమానిక విన్యాసాలపై ప్రధాని నెహ్రూ నిన్న లోకసభలో ఒక ప్రకటన చేస్తూ ఈ విన్యాసాలవల్ల ఇండియా తన మౌలిక విధానాన్ని విడనాడబోదని ఉద్ఘాటించారు.

సంయుక్త వైమానిక విన్యాసాలకు అనుమతించడం ద్వారా ఇండియా తన మౌలిక విధానాన్ని విడనాడుతున్నదని, విదేశ విమానాలకు భారత భూభాగంపై స్థావరాలను కల్పిస్తున్నారని కొంతమంది చేస్తున్న విమర్శను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

"ఈ విమర్శవల్ల నేను హర్షం వెలిబుచ్చలేకపోతున్నాను. సాంకేతికంగా ఉన్నతస్థాయిలోవున్న విమానాలను నడపడంలో మన వైమానికులకు శిక్షణను యివ్వడానికి మాత్రమే ఈ విన్యాసాలు ఉద్దేశింపబడినవి అయితే మనకు ఎత్తులో ఎగిరే సైపర్ విమానాలు లేవు.

"అయినప్పటికి భారత వైమానిక దళం పర్యవేక్షణ క్రింద జరిగే విన్యాసాలలో పాల్గొనడానికి సుముఖత నూపిన విదేశాల విమానాలతో మనం శిక్షణను ఎందుకు పొందకూడదో అర్థం కావడంలేదు

"విదేశీ విమానాలు మన దేశంలో కొలిదివారాలుపాటు మాత్రమే వుంటాయి. సంయుక్త శిక్షణ విన్యాసాలు ముగిసిన తర్వాత అవి మరల పోతాయి.

"మేలిరకపు విమానాలను మనం పొందిన తర్వాత వైమానికులకు శిక్షణ గరపాలంటే మన వైమానిక దళాన్ని శక్తిమంతం చేసే కృషిలో జాప్యం జరగగలదు. వీలయినంత త్వరగా మన వైమానికులు శిక్షణ పొందడం అవసరం.

"రష్యా, కెనడా అమెరికాల నుంచి రవాణా విమానాలను, పాన్పునుంచి హెలికాప్టర్లను పొందడంద్వారా మన వైమానిక దళం రవాణా సౌకర్యతను పెంపొందించ జేయడానికి తగు చర్యలను తీసికొన్నాము.

శ్రీ హెచ్. వి కామత్: 1964 మార్చి నాటికిగాని పాశ్చాత్య దేశాల నుంచి మనకు పరికరాలు అందలేవని రక్షణమంత్రి ఇటీవలే ప్రకటించారు. ఈ లోపుగా చైనా నుంచి వైమానిక దాడి జరిగిన పక్షంలో మీరు ఏ విధంగా రక్షణ చర్యలను తీసుకొనగలరు

శ్రీ నెహ్రూ: కొలది వారాలలోనే సంచార రాడార్ కేంద్రాలను దేశంలో ఏర్పాటు చేస్తున్నాము.

వచ్చే ఏడాది నాటికి శాశ్వతమైన రాడార్ కేంద్రాల ఏర్పాటు జరుగుతుంది"

రాజ్యసభలో రక్షణ మంత్రి ప్రకటన

రాడార్ పరికరాల సప్లయి, సంయుక్త వైమానిక విన్యాసాలు, భారతీయ వైమానిక దళ సభ్యులకు శిక్షణకు ఇవ్వడానికి ఉద్దేశించినవేనని రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

రవాణా విమానాల పరిస్థితి ప్రస్తుతం సంతృప్తికరంగా వున్నదని ఆయనఅన్నారు

సూపర్ సానిక్ ఫైటర్ విమానాల సప్లయి విషయంలో అమెరికా తిరస్కరించే సమస్య లేదని ఆయన చెప్పారు. ఇది మన అభ్యర్థనపై ఆధారపడి వుంటుందని ఆయన పేర్కొన్నారు

సూపర్ సానిక్ విమానాలను దేశంలో ఉత్పత్తి చేయడానికి తీవ్ర కృషిజరుగుతున్నదని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 18— కాంగ్రెస్ పక్ష స్వేచ్ఛా వాణిజ్య మండలం మొదట అంగీకరించిన ప్రాంతంలో ప్రారంభించబడుతుందని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్‌షా మొన్న లోకసభలో తెలియజేశారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, ఆగస్టు 19

ఓపెనింగ్	... 33 43
క్లోజింగ్	... 33.45

చక్కెర సరఫరా

అన్ని రాష్ట్రాలకు న్యాయసమ్మతంగా జరుపుతున్నట్టు శ్రీ థామస్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21—

చక్కెర కేటాయింపు విషయంలో ఏ రాష్ట్రం పట్ల వివక్షత చూపడంలేదని, అన్ని రాష్ట్రాలకు కోటాలు యివ్వబడుతున్నవని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ఉప మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

చక్కెర పంపిణీకి రాష్ట్రాలు కొన్ని క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటున్నవని ఆయన చెబుతూ చక్కెర సరఫరా తక్కువగా వున్న కారణంగా ఈ చర్యలను తీసికొనడం తప్పదన్నారు.

చక్కెర మార్కెటింగ్ బోర్డును ఏర్పాటు చేసే విషయం యింకా ప్రభుత్వ పరిశీలనలో వున్నదని థామస్ తెలుపుతూ ఈ బోర్డు ఏర్పాటైన తరువాత నెలలో ఎన్నాళ్లకు ఉత్పత్తి చేసే చక్కెరను సేకరించి నిల్వ చేయడం జరుగుతుందని ఆయన వివరించగలదన్నారు.

దేశంలో ఇప్పుడు చక్కెర పరిస్థితి కొంత కోరతగా వున్నదని అయన తెలుపుతూ మనకు అందుబాటులో వున్న వరహాలకు తగుగుణంగానే మన అవసరాలను సరిపుచ్చుకొనాలన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం వద్ద సుమారు నాలుగు లక్షల టన్నుల చక్కెర వున్నదని థామస్ తెలిపారు.

ఆగస్టు 30 వ తేదీన 2 20 లక్షల టన్నుల చక్కెరను, అక్టోబరు నెలకు తేదీన మరి 1.40 లక్షల టన్నుల చక్కెరను, అక్టోబరు నెలమధ్యలో 1.22 లక్షలటన్నుల చక్కెరను తాను విడుదల చేయనున్నట్లు కేంద్రం రాష్ట్రాలకు తెలిపినదని ఆయన వివరించారు.

సూరు కోట్ల రూపాయలు విలువగల ఆయుధాలు

ఈ ఏడాదిలో ఉత్పత్తికి ఏర్పాట్లు జరిగినట్టు లోకసభలో శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 19—

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడులోకసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధాన మిస్తూ ఆయుధాలు, ఆయుధ సామగ్రి ఉత్పత్తిని హెచ్చించడానికి తగు చర్యలను తీసికొన్నట్టు తెలియజేశారు.

అధిక ప్రాధాన్యంగల ఆయుధ సామగ్రి ఉత్పత్తి అవకాశాలు కల్పించినట్టు కూడా ఆయన చెప్పారు

రక్షణ కార్యక్రమం ప్రథమ ఘట్టంకింద అరు కొత్త ఫ్యాక్టరీలను స్థాపించడానికి ప్లానులను సిద్ధం చేసినట్టు కూడా ఆయన తెలిపారు.

1963-64వ సంవత్సరంలో 100 కోట్ల విలువగల ఆయుధ సామగ్రిని ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు జరిగినవని శ్రీ చవాన్ వివరించారు.

అంటే 1961-62వ సంవత్సరంలో కంటే రెట్టింపుగా ఉత్పత్తిని అభివృద్ధి చేయవలసి వుంటుందని ఆయన వివరించారు.

గోవాలో మద్యనిషేధం

అద్యతన భావిలోనే గోవాలో మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించడంలేదని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

ప్రజాభిప్రాయాన్ని పరిగణించకుండా ముందుగానే ఎట్టి చర్యకు తీసికొనబోమని గోవాప్రజకు ఇచ్చిన హామీ దృష్ట్యా ప్రభుత్వం ఇప్పుడప్పుడే మద్య నిషేధాన్ని అక్కడ ప్రవేశ పెట్టబోదని ఆయన అన్నారు.

సెరాజుద్దీన్ కేసు: అధికారులపై దర్యాప్తు ముగింపు

సెరాజుద్దీన్ వ్యవహారాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులపై దర్యాప్తు ముగిసినదని హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఈ కేసును త్వరలోనే న్యాయస్థానం విచారణకు పంపింపవచ్చునని ఆయన అన్నారు.

మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవీయపై వచ్చిన ఆరోపణల గురించి దర్యాప్తు జరిపిన జస్టిస్ దాస్ నివేదికపై ప్రధాని చేసిన ప్రకటనను విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు సభవారు ముందుంచినప్పుడు సభ్యులు పలు ప్రశ్నలు వేశారు.

దానికి హోం మంత్రి సమాధానమిస్తూ ఈ విషయాలను తెలియజేశారు.

విదేశాలలో త్రివిధదళాల అధికారులకు శిక్షణ

1963 లో త్రివిధ దళాలకు చెందిన 164 మంది అధికారులు ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, హాంకాంగ్, జపాన్, మలయా, బ్రిటన్, అమెరికా, రష్యా, పశ్చిమ జర్మనీలలో శిక్షణ పొందారని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో చెప్పారు

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ విదేశాలకు దొరకనందువల్ల బ్రిటన్‌లో నిర్మింపబడిన విమానాలు అప్పుడప్పుడు ఉపయోగపడకుండా పోతున్నవని అన్నారు.

ఈ విమానాల విడిభాగాలు బ్రిటన్‌లో ఇప్పుడు ఉత్పత్తికాక పోవడం పెద్ద ఇబ్బందిగా వున్నదని అయితే ప్రస్తుతం విడిభాగాల సప్లయి పరిస్థితి మెరుగు పడినదని ఆయన చెప్పారు.

రైల్వే శాఖ కార్యకలాపాలలో హిందీ వినియోగం

నూటికి 60 మంది ఉద్యోగులకు హిందీ తెలిసిన ప్రాంతాలలో పైళ్ళ నిర్వాహణలో హిందీభాషను వాడవచ్చునని రైల్వే బోర్డు ఉత్తరవు చేసినట్టు ఉపమంత్రి శ్రీ షాహనవాజ్‌ఖాన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

హిందీ భాషను మాట్లాడే ప్రాంతాలలో దీనిని ప్రయోగాత్మక చర్యగా తీసికొనడం జరిగినదని ఆయన అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

బొంబాయి, ఆగస్టు 19— సెప్టెంబరు రెండవ తేదీనుంచి ప్రారంభం కానున్న మహారాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలో చర్చించే నిమిత్తం ప్రతిపక్షాలవారు శ్రీ కన్నమ్‌వార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చారు.

ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ సోషలిస్టు పార్టీల తరఫున ఈ తీర్మానం ప్రతిపాదించగలరు.

జాతి పునర్నిర్మాణంలో కార్యక్రమ పరిశీలన విధానావశ్యకతపై ఆగస్టు 31 వ తేదీ నుంచి మూడురోజులపాటు న్యూఢిల్లీలో ఏర్పాటైన సభ్యులు జరుగుతుంది.

ఇండోనీసియా వైమానిక దళం ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— ఎయిర్ వైస్ మార్షల్ ఒకర్ దని నాయకత్వంగల ఇండోనీసియన్ వైమానిక దళ ప్రతినిధి వర్గం ఇండియాలో నాలుగు రోజులపాటు సుహృద్భావ పర్యటన జరపే నిమిత్తం రేపు ఇక్కడకు రానున్నది.

ఇండియా వైమానికి సిబ్బంది ప్రధానాధికారి ఎయిర్ వైస్ మార్షల్ ఇంజనీర్ ఆహ్వానంపై వారు మనదేశానికి వస్తున్నారు.

ఉభయులకు సంబంధించిన సమస్యలను గురించి శ్రీ ఒకర్ దని చర్చలు జరపగలరని, బెంగుళూరులో శిక్షణ పొందుతున్న ఇండోనీసియా వైమానిక సిబ్బందిని ఆయన కలుసుకొనగలరని నే దిక్కడొక పత్రికా ప్రకటన వెలువరించింది.

కొమెంగ్ డివిజన్‌లో కొండజాతి వారి దాడి

12 మంది నీఫా అధికారులు మరణించినట్టు వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 20—కామెంగ్ సరిహద్దు డివిజన్‌లో చాయింగ్ తాబా వద్ద గత మే నెల 31 వ తేదీన సాయుధులైన కొందరు కొండజాతి వారు జరిపిన దాడిలో 12 మంది నీఫా అధికారులు మరణించినట్టు విదేశాంగ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న లోకసభలో చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ సంఘటనను గురించి తెలియగానే అక్కడ పరిపాలనా పరంగా అవసరమైన ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయబడినవని. సంఘటన జరిగిన రెండు నెలల లోగానే ఆ కొండజాతి వారు తమ దాడిలో పట్టుకుపోయిన ఆయుధాలను తిరిగి వశపరచుకొనడం జరిగినదని అన్నారు.

ఈ దాడిలో సంబంధంగల 41 మంది నేరస్థులను కస్టడీలోకి తీసుకొనడం జరిగినదని ఈ సందర్భంలో స్థానిక ప్రజలు సహకరించారని ఆయన అన్నారు.

అయితే ఈ సంఘటనతో చైనాకు ఎలాంటి సంబంధం లేదని కేవలం స్థానిక కారణాల వల్లనే ఇది సంభవించినదని ఆయన వివరించారు.

దేశంలో రవాణా విమానాలు

తగినన్ని కలవని రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 19—రక్షణ అవసరాలకు తగినన్ని రవాణా విమానాలు ఇండియాలో కలవని రక్షణమంత్రి శ్రీ వై బి చవాన్ నేడు లోకసభలో చెప్పారు.

ఇండియలో కార్గో విమానాలను తయారుచేసే విషయాన్ని గురించి అవ్రో-748 విమానాల పరిశీలను పరిశీలించిన తర్వాత యోచించగలమని ఆయన నేడు ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

16 కార్గో రవాణా విమానాలను ఇండియాకు విక్రయించడానికి కెనడా ప్రభుత్వం తన సంసిద్ధతను తెలియ జేసినదని ఆయన వెల్లడించారు.

అవసరమైతే ఇతర మార్గాలనుంచికూడా ప్రభుత్వం అట్టి విమానాలను కొనుగోలు చేయగలదని శ్రీ చవాన్ చెప్పారు.

కుటుంబ నియంత్రణంపై గోష్ఠి

హైదరాబాద్‌లో 22 వ తేదీన గవర్నర్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 20— ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ ఈనెల 22 వ తేదీన స్థానిక గాంధి వైద్యకళాశాలలో కుటుంబ నియంత్రణంపై గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి దానికి అధ్యక్షత వహిస్తారు.

కుటుంబ నియంత్రణ సంఘం, సంఘిక ఆరోగ్య పరిశోధక సంఘం సంయుక్తాధ్వర్యాన ఏర్పాటైన ఈగోష్ఠి ఆగస్టు 26 వ తేదీనాటికి ముగుస్తుంది.

ఈ సందర్భంలో కుటుంబ నియంత్రణకు సంబంధించిన ప్రదర్శనం కూడా ఏర్పాటవుతుంది.

డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 20—పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిసెంబర్ నెలలో జరిగే స్పెషల్, డిపార్టుమెంటల్ పరీక్షలు నిర్వహించనున్నది.

డిపార్టుమెంటల్ పరీక్షలకు దరఖాస్తులు సెప్టెంబర్ 23 వ తేదీలోగా ఆయా శాఖల అధికారులకు చేరునట్లుగా పంపాలి, స్పెషల్ పరీక్షలకు కూడా దరఖాస్తులు సెప్టెంబర్ 30 వ తేదీలోగా జరభాస్తులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయానికి పంపాలి.

గోదావరి నీటిమట్టం మరికొంత పెరుగుదల

సోమవారం మధ్యాహ్నం భద్రాచలంవద్ద 159 అడుగులు వున్నట్టు వార్త

భద్రాచలం, ఆగస్టు 19—

గోదావరి నదిమట్టం నేటి మధ్యాహ్నం రెండు గంటలకు భద్రాచలంవద్ద 159 అడుగులు వున్నది

నది ఎగువ పాంతాల నుంచి వచ్చిన వార్తలను బట్టి గోదావరి నీటి మట్టం ఇంకా పెరగవచ్చునని తెలుస్తున్నది.

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఎలాటి ఆపాంతర పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి వీలుగా పడవకి రెండు వైపులా మోటారు లాంచీలను సిద్ధంచేసి వుంచినట్టు చెప్పారు.

పరిస్థితిని తట్టుకొనడంకోసం తగినంతగా ఆహారధాన్యాలను కూడా జాగ్రత్తచేసి వుంచారు.

దరలు పెరగకుండా నిరోధించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు.

వరద ప్రమాదానికి గురికాగల అవకాశం వున్నట్టు భావిస్తున్న గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయడానికై అధికార సంస్థలకు చెందిన సహాయక బృందాలు పంపబడినవి.

గోదావరి ఉపనదులైన పైనగంగ, వర్దాలు కూడా పొంగినవి. దుమ్మగూడెం అశ్వారావుపేట నేటి మధ్యాహ్నం గోదావరి వరద మట్టం 20 అడుగు లున్నది.

అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ ఏ కె గోపాలన్ ఆగస్టు 18 వ తేదీన మాట్లాడుతూ, ప్రస్తుతం ఆమలులోవున్న భూసంస్కరణల చట్టం స్థానే కొత్త బిల్లును ప్రవేశపెట్టడానికి కేరళ ప్రభుత్వం తీసికొన్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌లు నిర్దేశించిన విధానాలకు విరుద్ధమని చెప్పినట్టు త్రిచూర్ వార్త.

ఆకాశవాణి

గురువారం, ఆగస్టు 22

(శక 1885 శ్రావణ 31)

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6 40 ఆంగ్లంలో వార్తలు, 6-46 భక్తిరంజని: కాశీ కృష్ణాచార్య బృందం నారాయణ నుడాడాడు, 6-55 మాతృముత్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగం, 7-3 పల్లవి పల్లవి కృష్ణమూర్తి, 8-00 ఆంగ్లమున వార్తలు, 8 15 దేశభక్తి గేయాలు, 8-30 సుందరం పల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్. మ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 భారత దేశం: చైనా భూతం, 12 20 వాద్య సంగీతం, 12 30 కార్మికుల కార్యక్రమం, 1 00 పల్లవి పల్లి కృష్ణమూర్తి, 1-30 ఫిల్మ్ సంగీతం, 1-00 ఆంగ్లమున వార్తలు, సా 6-00 స్థానిక ప్రసారములు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6 20 గ్రామస్థుల కార్యక్రమం, 00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 ఆకాశవాణి వార్తావాహిని, 8-40 లలిత సంగీతం, 8-55 నేటి విశేషాలు 00 ఆంగ్లమున వార్తలు, 9-15 భారత దేశం: చైనా భూతం, 9-25 లలితసంగీతం, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం: తరంగాలు. తిమిరిగిలాం: హిందీమాతృక: విష్ణుప్రభాకర్ (మద్రాస్ నుంచి రిలే) 10 30 ఆంగ్లమున వార్తలు, 10-35 వాద్య సంగీతం, 10-45 భారత దేశం: నేటి మధ్యాహ్నం గోదావరి వరద మట్టం 20 అడుగు లున్నది.

హైదరాబాద్-ఎ

495 4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ 6-30 సుప్రభాతం 6-40 ఆంగ్లమున వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 మాతృముత్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-20 సంగీత కథలు, 7-30 లలిత సంగీతం: ఎమ్ లక్ష్మీనరసింహారావు, 7-45 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయోలిన్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8 15 విజయవాడ వలె. మ 11 40 మాధ్యమిక పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-30 సినిమా సంగీతం: వర్మ చక్రం-ఎలియస్ వ్యాసులు. 1-50 తెలుగులో వార్తలు. సా 6 00 స్థానిక ప్రసారాలు 6 05 ప్రాంతీయ వార్తలు, 6 20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగు వార్తలు, 7-45 రాగం తానం పల్లవి, 8 30 ఆకాశవాణి వార్తావాహిని, 8-40 లలిత సంగీతం, 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం, 10 30 ఆంగ్లమున వార్తలు. 11 00 శుభరాత్రి: మూడు అగ్గి మనః ప్రసాద సమాప్తి

హైదరాబాద్-బి

39.42 మీ (3955 కిలోసైకిళ్లు)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె. మ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 సీమ: పిలయ విద్యాంసుడు. 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 వయోలిన్: పిలయ విద్యాంసుడు. 1-30 హైదరాబాద్ ఎ వలె సా 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్

కృష్ణా, గోదావరి జలాల పంపిణీ సమస్య

కేంద్ర నీటిపారుదలశాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ సమస్య నిన్న ఇక్కడ కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ వర్గకు అధ్యక్షత వహించిన కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ సమస్యపై చర్చతో తగు వ్యవధి కల్పించడానికి వీలుగా అవసరమైతే దానిపై ప్రత్యేకంగా చర్చ జరపడానికి తాను ఇష్టపడుతున్నట్టు తెలియజేశారని చెప్పబడుతున్నది.

ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టును మంజూరు చేయడం వల్ల ఇతర రాష్ట్రాలలోని ప్రాజెక్టులకు దెబ్బ కలుగకుండా చూడడానికై సాంకేతిక సలహా సంఘం ఒకటి ఏర్పాటయిందని సభ్యులకు మంత్రి తెలియజేశారు.

ఈ సలహా సంఘం ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిమీదటే ప్రాజెక్టులను మంజూరుచేయడం జరిగినట్టుకూడా ఆయన వెల్లడించారు.

తమ తమ రాష్ట్రాలలో ప్రాజెక్టుల నిర్మాణంలో పురోభివృద్ధిగురించి తమ వివరణ తెలుసుకోవడానికై ఈ ప్రాజెక్టులను సందర్శించడానికి తగు సౌకర్యాలు కల్పించాలని సభ్యులు కోరారు.

దీనివల్ల ప్రాజెక్టు అధికారులు ఎదుర్కొంటున్న చిక్కులను సభ్యులు కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి వీలుకలగడంవల్ల నిర్మాణపనులు సత్వరంగా సాగడానికి ఇది అత్యంత ప్రయోజనకరం కాగలదని మంత్రి అంగీకరించారు.

దీనికై అవసరమైన సౌకర్యాలు కల్పించే సమస్యనుగురించి రాష్ట్రాల నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రులతో తానుచర్చించగలనని ఆయన హామీనిచ్చారు.

గుజరాత్‌లోని ఉకాయ్ విద్యుచ్ఛక్తి కేంద్రంలోని మొదటి రెండు విభాగాలు ఈ ఏడాది చివరకు ప్రారంభింపబడగలవని సభ్యులకు తెలియజేయబడింది.

ఈ ప్రాజెక్టుకు 25 కోట్ల రూపాయల మేరకు ఖర్చు కాగలదని అంతకు పేయబడింది.

ఈ విద్యుచ్ఛక్తి కేంద్రంలో మొదటి దశలో 68 500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే నాలుగు విభాగాలు నెలకొల్పబడతాయి.

నీటి పారుదల సభకాలకు కేటాయించిన నిధులను కొన్ని రాష్ట్రాలు ఇతర కార్యక్రమాలకు వినియోగిస్తున్నవని కొందరు సభ్యులు ఈ సందర్భంలో చెప్పారు.

నీటి పారుదల సభకాలకు కేటాయించిన నిధులు మరొక రంగానికి వినియోగించడం అవాంఛనీయమని, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా చేయకుండా తాను తీసుకొనవలసిన చర్యలను గురించి తాను పరిశీలించ గలనని మంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

గుజరాత్‌లోని ఏడు పెద్ద నీటి పారుదల సభకాలలో, కొన్నింటిని అధిక ప్రాధాన్యం ప్రాతిపదికపై చేపట్టాలని ఒక సభ్యుడు సూచించగా, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలను తెలుసుకొనవలసినదిగా మంత్రి అంగీకరించినట్టు తెలుస్తున్నది

రోడ్డు రవాణా పరిశ్రమకు వేజ్ బోర్డు

ఏర్పాటు చేసే తలంపు లేదని కేంద్ర ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—రోడ్డు రవాణా పరిశ్రమకు వేజ్ బోర్డును ఏర్పాటు చేసే అవసరం తలదని ప్రభుత్వం భావించడం లేదని కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయ నిన్న లోకసభలో తెలియజేశారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ కనీస వేతనాల చట్టం క్రింద ఏర్పడిన యంత్రాంగం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలే అవసరమైన తర్కలు తీసుకుంటున్నవని చెప్పారు.

గొల్లప్రోలు ఉన్నత పాఠశాల భవన ప్రారంభోత్సవం

కాకినాడ, ఆగస్టు 20—గొల్లప్రోలులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి 15 వ తేదీన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

పాఠశాల సంఘం అధ్యక్షుడు శ్రీ నాగూరయ్య వదన్యులకు స్వాగతం చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో తణుకులో శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు గారి అధ్వర్యాన 100 జతల ఎడ్లతో గొప్ప ఊరేగింపు జరిగినప్పుడు తీసిన ఫొటో

"దేశరక్షణకు తోడ్పడండి"

గౌర సమితి సభలో గవర్నర్ శ్రీనగేష్ ఉద్బోధ

శ్రీకాకుళం, ఆగస్టు 20—గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేష్ 14 వ తేదీన శ్రీకాకుళం దేవాలయం సందర్శించారు. ఆయనకు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ సి. కోటేశ్వరరావు దేవాలయ మర్యాదలతో స్వాగత మిచ్చారు. గవర్నర్ శాలిహుండం తవ్వకాలనుకూడా సందర్శించారు.

గౌర పంచాయతీ సమితివారు శ్రీనగేష్‌కు సన్మానపత్రం, వినతిపత్రం సమర్పించారు. గవర్నర్ ఆత్యయిక పరిస్థితి వివరించి జాతీయ రక్షణ నిధికి 1116 రూపాయల విరాళమిచ్చినందుకు అభినందించారు. దేశరక్షణకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ తంగి సత్యనారాయణ సన్మానపత్రం చదివారు.

గవర్నర్ శ్రీ శ్రీనగేష్ ఇక్కడ కలెక్టరేట్‌లో మాట్లాడుతూ కష్టపడి పనిచేయవలసిందని అధికారులకు హితవు చెప్పారు ప్రజాసహకారద్వారా దేశాభ్యుదయానికై ప్రజా సహకారం తీసుకోవలసిందని విజ్ఞప్తిచేశారు.

కలెక్టర్ శ్రీ మురళీధరరావు జిల్లాలో గవర్నర్ రెండు రోజుల కార్యక్రమాన్ని సమీక్షించారు. శ్రీకాకుళంలో 516 రూపాయలు, దేవస్థానం ఉద్యోగులు 175 రూపాయలు రక్షణ నిధికి విరాళంగా గవర్నర్‌కు సమర్పించారు.

గోదావరికి వరద

బూర్గంపాడు సమితిలో అయిదువందల ఎకరాల ముంపు

కొత్తగూడెం, ఆగస్టు 20—భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఆదివారం సాయంత్రం 49 అడుగులు వుండగా, సోమవారం సాయంత్రానికి 52-53 అడుగుల మధ్య వరకు పెరిగినట్టు ఇక్కడకు అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది. నదీ మట్టం క్రమేపీ పెరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

బూర్గంపాడు పంచాయతీసమితి ప్రాంతంలో అయిదువందలఎకరాల పరిధిలోనాలువరద నీటిలో మునిగిపోయినట్టు సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటప్పయ్య చెప్పారు.

శ్రీ నోరి నరసింహం మృతి

కాకినాడ, ఆగస్టు 20—ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్త, ఒకటవ మంత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నోరి నరసింహం 11 వ తేదీ రాత్రి ఇక్కడ మరణించారు.

ఆయన 1923లో ఇక్కడ జరిగినకాంగ్రెస్ మహాసభలలో వలంటీర్ దళాల కెప్టెన్‌గా వ్యవహరించారు. గత 49 ఏండ్లుగా అప్పు కాంగ్రెస్ ఉద్యమాలలోను పాల్గొన్నారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 20 —

బంగారం 1 కిలో గ్రాము	226 00
10 గ్రాము	2.26

ధాన్యం

కొత్తవి	27-00

అక్కడక్కడ నియ్యం 100 కె. జిలుకు 57-5

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	215-00
పాతవి	235-00
రాజమండ్రిలో కొత్తవి	190-00
పాతవి	202-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	185-00
పండువి	210-00
పాలకొల్లులో కొత్తవి	205-00
పాతవి	220-00

బొంబాయి మార్కెట్

అమదం	168 50
వేరుశనగ	220-75
అవిసె గింజలు	37.50
పత్తి రకాలు	98 25

సికింద్రాబాద్ డివిజనల్ కార్యాలయం భవనం

అద్దె పెంపుదలకు కార్పొరేషన్ ఆమోదం: దీనికి విరసనగా ప్రతిపక్షాల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 20—

సికింద్రాబాద్ డివిజనల్ కార్యాలయాలువున్న భవనం అద్దెను నెలకు 385 రూపాయల నుంచి 1,200 రూపాయల మేరకు హెచ్చిస్తూ స్థాయీసంఘం చేసిన తీర్మానాన్ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిన్న మెజారిటీ వోటుతో ఆమోదించింది.

అంతకుముందు స్థాయీసంఘం నిర్ణయానికి నిరసన తెలుపుతూ కొంతమంది సభ్యులు వాకౌట్ చేశారు

సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయాలు వున్న భవనం అద్దెను నెలకు 385.72రూపాయలు నుంచి 1,200 రూపాయలకు హెచ్చించాలని 1960 అక్టోబరు నెల నుంచి ఈ అద్దెను అద్దె మొత్తాన్ని వసూలు చేయాలని స్థాయీ సంఘం చేసిన నిర్ణయం న్యాయవిరుద్ధమని పేర్కొంటూ ఐక్యపౌర సంఘం ముజ్లిస్ సభ్యులు, కొంత మంది స్వతంత్రులు వాకౌట్ చేశారు.

సోషలిస్టు వ్యతిరేక సభ్యులైన శ్రీ దేవేందర్‌పురి గోస్వామి ఈ తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశారు.

వోటింగ్ అయిన అనంతరం ఆయన దీనిపై దర్యాప్తుకు ముగ్గురు సభ్యులతో "అడ్‌హాక్" కమిటీని ఏర్పాటు చేయాలన్న తన సూచనను కార్పొరేషన్ వ్యతిరేకించినందుకు నిరసనగా సభనుంచి వాకౌట్ చేశారు.

వోటింగ్ జరగడానికి ముందు కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ సర్దార్ పటేల్ రోడ్డులో సికింద్రాబాద్ డివిజనల్ కార్యాలయాల నిర్మాణానికి ఒక కంట్రాక్టరునుంచి పెందరు అనుమతించిన పరిస్థితులు, తరువాత స్థాయీ సంఘం ఆ పెండరును ఉపసంహరించుకొని మరొక కంట్రాక్టరుకు ఇచ్చిన సందర్భాన్ని గురించి వివరించారు.

సర్వసభ్య సమావేశం అనుమతి పొందడానికి ముందు భవనం యజమానికి పెంచిన అద్దె బకాయిలు తాను చెల్లింపవలసి వచ్చిన పరిస్థితులను గురించి అకౌంట్స్ ఎక్జామినర్ శ్రీ గోపికిషన్ వివరించారు.

ఈ సమావేశంలో చర్చ జరుగుతున్నప్పుడు ఒకటి, రెండు సందర్భాలలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

ప్రతిపక్ష సభ్యులంతా అద్దె నూటికి 300 వంతులు పెంపుదలకు వ్యతిరేకత తెలిపారు.

సీనియర్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సత్యనారాయణశాస్త్రి మాట్లాడుతూ, వ్యవహారమంతా గడిబిడిగా వున్నదని, విశ్వాసాన్ని జయటకు లాగడానికై న్యాయ విచారణ జరపాలని కోరారు.

అంతకుముందు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ, స్థాయీ సంఘం తీర్మానాన్ని బలపరచాలని, చీఫ్‌విప్ అనుమతిలేకుండా సభను విడిచి వెళ్ళరాదని తన పార్టీ సభ్యులకు ఆదేశించింది.

శ్రీ దేవేంద్ర పురీగోస్వామి (సోషలిస్టు) మాట్లాడుతూ, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఈ వ్యవహారాలు జరిపి, తద్వారా న్యాయ విరుద్ధంగా ప్రవర్తించడం జరిగిందన్నారు.

శ్రీ జగ్‌జీవన్ పర్షద్ (యు. సి. ఎన్.) మాట్లాడుతూ ఈ అద్దె పెంపుదలకు అనుమతించడానికి ముందు న్యాయ సలహా తీసుకొనడం జరిగిందేమో తెలుసుకొనగోరుతున్నానన్నారు.

నూటికి 75 వంతులు అద్దె పెంపుదలకు మాత్రమే తట్టలు అనుమతిస్తుందని, కాగా ఇప్పుడు నూటికి 300 వంతుల మేరకు అద్దె పెంచబడిందని ఆయన చెప్పారు.

కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ మాట్లాడుతూ కార్పొరేషన్ పది మాసాల అద్దె చెల్లింపలేదని, కాని భవనాలు ఖాళీ చేయవలసిందిగా నేను పెట్టినపుడు బకాయిలను కోర్టులో చెల్లింపడం జరిగిందని వివరించారు.

పబ్లిక్ వర్క్స్ శాఖ సూచనల ననుసరించి అద్దె నిర్ణయానికి రెండు రకాల "షెడ్యూల్స్" తయారు చేయబడినవని, అవి స్థాయీసంఘం ముందు వుంచబడలేదని అజిత్‌సింగ్ చెప్పారు

వాటిని ప్రకటించవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు పెక్కుమంది కోరారు కాని, కమిషనర్ వాటిని బహిరంగం చేయడానికి నిరాకరించారు.

చివరకు డెప్యూటీ మేయర్ రూలింగ్‌పై, ఒక షెడ్యూలు ననుసరించి కార్పొరేషన్ అధీనంలో వున్న ప్రాంతం అంతటికి నెలకో వెయ్యి రూపాయలు అద్దె నిర్ణయించబడిందని కమిషనర్ చెల్లడించారు.

రెండవ దానిననుసరించి ఇంటి యజమానికి అద్దెకు ఇవ్వడానికి అంగీకరించిన భవనానికి మాత్రమే 600-700 రూపాయల మధ్య అద్దె నిర్ణయింప బడిందని ఆయన చెపారు.

ఈ భవనం అద్దె 1200 రూపాయలు స్థాయీసంఘం తీర్మానంలో సూచించినట్టు తాను నిర్ణయించినది కాదని అడిషనల్ కమిషనర్ చెప్పారని, కార్పొరేషన్ "సైర్వ్" దీనిని బలపరచుతున్నవని శ్రీ అజిత్‌సింగ్ వివరించారు.

మీర్ ఆలంమండీ వద్ద పారిశుధ్య పరిస్థితులు

కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ విన్నటి మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో పట్టణంలోని పెద్దదైన కూరగాయల మార్కెట్ మీర్ ఆలంమండీ వద్ద హీనంగా వున్న పారిశుధ్య పరిస్థితులను గురించి వివరించారు.

ఈ మండికి డ్రైనేజు లేదని, ప్రయివేటు యాజమాన్యం కింద నిర్వహింపబడుతున్నదని, ఇక్కడ పారిశుధ్యపు పరిస్థితులపై తగు తర్కలు తీసుకొన వలసిందిగా యజమానులకు ఆదేశించడం జరిగిందని ఆయన చెప్పారు.

ఇక్కడ పారిశుధ్యపు కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి ఆ ఖర్చును మేనేజిమెంట్ నుంచి వసూలు చేయవలసిందిగా హెల్త్ఆఫీసర్‌కు ఆదేశాలు ఇచ్చినట్టు కూడా ఆయన తెలియజేశారు.

నిన్న ఉదయం మేయర్ శ్రీమతి కముదినీ దేవి, కమిషనర్ ప్రభృతులలో మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించారు.

ప్రజాస్వామ్య రక్షణకు కంకణ ధారణ

మెదక్ జిల్లా కలెక్టర్ ఉద్బోధ

మెదక్, ఆగస్టు 20— మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి స్వాతంత్ర్య దినోత్సవంనాడు స్థానిక పెరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ జీవితాన్ని అంకితం చేయడానికి కంకణం కట్టుకోవాలని, మాతృదేశ రక్షణకు విశేష త్యాగాలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం. బాగారెడ్డి మాట్లాడుతూ ప్రజలలో ఐక్యత అత్యవసరమని చెప్పారు.

జిల్లా న్యాయమూర్తి శ్రీ జె. ఎం. నాథ్రే, శ్రీ పి. రామచంద్రారెడ్డి (ఎం.ఎల్.ఎ) శ్రీ కె. కృష్ణమాచారి ప్రభృతులుకూడా ప్రసంగించారు.

అఖిల భారత విద్యా సర్వీసు ఏర్పాటు

పది రాష్ట్రాలు సుముఖంగా వున్నవట

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

అఖిలభారత విద్యా సర్వీసును ఏర్పాటు చేయడానికి పది రాష్ట్ర ప్రభుత్వాలు తమ సుముఖతను ప్రకటించినవని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. ఎం. హజార్నవిస్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎస్. జైపురియా ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ ప్రతిపాదనను నాలుగు రాష్ట్రాలు వ్యతిరేకించినవని చెప్పారు.

ఈ సమస్యపై విడి రాష్ట్ర ప్రభుత్వాలతో ఇంకా సంప్రతింపులు జరుగుతున్నవని తెలిపారు.

డాక్టర్ ఎ సుబ్బారావు ప్రశ్నకు గనులు, ఇంధనాలశాఖ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ సమాధానమిస్తూ, నైవేలిలో లిగ్నైట్ ఉత్పత్తులను 3.5 మిలియన్‌లనుంచి 1965 నాటికి అరు మిలియన్‌లకు అధికం చేయడానికి వీలుగా ఆధునిక యంత్రసామగ్రి దిగుమతి చేస్తున్నట్టు తెలియజేశారు.

నైవేలి విద్యుత్కేంద్రంలో ఉత్పత్తి శక్తిని 400 నుంచి 610 మెగావాట్‌ల వరకు పెంచే సంకల్పంతో లిగ్నైట్ ఉత్పత్తులను విస్తృతం చేయడానికి నిర్ణయించినట్టు మంత్రి చెప్పారు.

లిగ్నైట్ ధరలన్ను 13 లేదా 14 రూపాయలు వుంటుందని, పూర్తి ఉత్పత్తి ప్రమాణానికి చేరుకొనే నాటికి దీని ధర బొగ్గు కంటె తక్కువగా వుండగలదని మంత్రి తెలిపారు.

నైవేలి వద్ద లిగ్నైట్ 3 53 000 టన్నుల ఉత్పత్తి జరిగినదని, ఈ మేడాదిలో 1,102 మిలియన్‌ల టన్నులను ఉత్పత్తిచేయాలని లక్షింపబడినదని శ్రీ హజార్నవిస్ తెలియజేశారు.

పెట్రోలియమ్ ఉత్పత్తుల వాడకం

దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల అదనపు అవసరాలకు సంబంధించిన సమస్యపై ప్లానింగ్ కమిషన్ చర్చించగలదని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నకు శ్రీ అలగేశన్ సమాధానంగా తెలియజేశారు.

పెట్రోలు విధానంపై ప్రభుత్వంలోనే భిన్నమైన అభిప్రాయాలు కలవని, పారిశ్రామిక విధానం తీర్మానాన్నిబట్టి గనులు, ఇంధనాలు, ఆర్థిక మంత్రిత్వశాఖలు, ప్రణాళిక సంఘం కలసి ఈసమస్యను చర్చించగలవని ఆయన చెప్పారు.

శ్రీ టి.డి. భోజర్‌గౌడ్ అడిగిన ప్రశ్నకు ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, రాష్ట్రకమిటీ తన నివేదిక, ఉత్పత్తిదారుల కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందినప్పటికీ ఉక్కు పై కంట్రోలు విధానాన్ని కొనసాగించే విషయమై తగు నిర్ణయం చేయబడగలదని చెప్పారు.

అమెరికన్ విద్యార్థిబృందం హైదరాబాద్‌రాక

భారత సంస్కృతి పరిశీలనకై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— 11 మంది అమెరికన్ విద్యార్థులు ఇక్కడకు వచ్చారు. అందులో ఆరుగురు బాలికలు, అయిదుగురు బాలురు వున్నారు. వారు 31 వ తేదీ వరకు ఇక్కడవుంటారు. "అంతర్జాతీయ జీవనకార్యక్రమ ప్రయోగపథకం"కింద వారు ఇక్కడ వుంటారు.

వారు యిప్పుడు జంటనగరవాసుల ఇళ్లలో నివసిస్తున్నారు. వారు భారతీయుల సంస్కృతి, జీవనపద్ధతులను పరిశీలిస్తారు.

ఈ కార్యదానికి శ్రీ ఎడ్వర్డ్ తర్చిల్ నాయకుడు. ఉస్మానియా యూనివర్శిటీ యువజన వ్యవహారాధికారి శ్రీ జి రత్నాలి ఈ బృందం ఆవసరాలను చూస్తున్నారు.

హైదరాబాదులో శ్రీ చిన్మయానందచే యజ్ఞ నిర్వహణ

26 వ తేదీ నుంచి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— స్వామి చిన్మయానంద 121 వ జయంత్యాన్ని 26 వ తేదీనుంచి సెప్టెంబర్ 16 వ తేదీ వరకు ఇక్కడ నిర్వహిస్తారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 26 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేష్ గీతా యజ్ఞానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రతిరోజూ గీతోపన్యాసాలు ఏర్పాటు చేయబడతాయి.

స్వామి చిన్మయానంద 25 వ తేదీన బొంబాయినుంచి ఇక్కడకు వస్తారు. యజ్ఞ సమయంలో ఆయన హిమాయత్‌నగర్‌లోని "అనహాయ విల్లా" లో మకాం చేస్తారు.

కంపెనీల నుంచి రాజకీయ పార్టీల విరాళాలు

వసూలు పద్ధతిని విరమించాలని రాజ్యసభ సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 20—రాజకీయ పార్టీలు కంపెనీలనుంచి విరాళాలను వసూలు చేసే పద్ధతిని విరమించుకొనాలని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఎ. డి. వజీ (ఇండిపెండెంట్) శ్రీ లోకనాథ్ మిశ్రా (స్వతంత్ర) లు విన్న రాజ్యసభలో కోరారు.

సభలో విన్న వివియన్‌బోస్ కమిషన్ నివేదికపై చర్చ జరిగిన సందర్భంలో ఈ సభ్యులు పై సూచన చేశారు.

ఈ కార్యద్వారా అవసరాలను నిర్మూలించడం సాధ్యపడగలదని వారు సూచించారు.

వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు అక్రమ కార్యలకు తలవడకుండా గట్టి కార్యలు తీసుకొనాలని అన్ని పార్టీల సభ్యులు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ శీలభద్రయాజి మాట్లాడుతూ ప్రస్తుతం అనుసరించబడుతున్న మిశ్రమ ఆర్థికవ్యవస్థ స్థానంలో సంపూర్ణ సోషలిస్టు వ్యవస్థను ప్రవేశపెట్టవలసిందిగా లోపాలు సరిదిద్దవని చెప్పారు.

శ్రీ నిరేన్ ఘోష్ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలకు తోడ్పడుతున్నదని చెబుతూ, కంపెనీల వ్యవహారాలపై పర్యవేక్షణ జరిపే విధిత్తం శాశ్వత సంఘాన్ని నియమించాలని సూచించారు.

ఆడిట్ సర్వీసును జాతీయం చేయాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. ఎస్. సత్యనారాయణ సూచించారు.

మెట్టుపల్లి : మెట్టుపల్లి శ్రీ వినాయక నవరాత్రోత్సవ సంఘం సభ్యులు శ్రీ దొంతుల శంకరయ్య అధ్యక్షతను సమావేశమై ఉత్సవం నిర్వహణకు ఒక కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ యుతులు డి. రాజాగుప్త (అధ్యక్షులు) నిస్సరి అనంత (కార్యదర్శి), సామలింగం (కోశాధికారి) మరికొందరు సభ్యులు.

బెల్లంపల్లిలోని ఎరువుల ఫ్యాక్టరీ

ఎత్తివేయ వలదని ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 20—బెల్లంపల్లిలో హైదరాబాద్ "కెమికల్స్" "ఫెర్టిలైజర్స్" ఫ్యాక్టరీని ఎత్తివేయాలన్న నిర్వాహక వర్గం ప్రతిపాదనకు హైదరాబాద్ రసాయనిక వస్తువులు, ఎరువుల ఉత్పత్తి కర్మాగార ఉద్యోగుల సమాఖ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది

ప్రభుత్వ యాజమాన్యంలోకల హైదరాబాద్ "కెమికల్స్, ఫెర్టిలైజర్స్" సంస్థకు హోలాలి, బెల్లంపల్లి, బోధన్‌లో మూడు ఫ్యాక్టరీలు వున్నాయి

బెల్లంపల్లిలో ఫ్యాక్టరీకి బాగా నష్టం వస్తున్నందువల్ల ఇప్పుడు దానిని ఎత్తివేయాలని తలపెట్టారు.

హిందీ మజ్‌దూర్ సభ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్ వి గిరి అధ్యక్షతన సమావేశమైన ఉద్యోగుల సమాఖ్య ఎరువులకు గిరాకీ ఎక్కువగా వున్నందువల్ల ఏజెంటు ద్వారా విక్రయం చేసే పద్ధతిని రద్దుచేసి వివిధ జిల్లాలలో డిపోలు నెలకొల్పడం ద్వారా వ్యయంగా విక్రయాలు ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అమోనియం సల్ఫేటు సూపర్‌ఫాస్ఫేటు వంటి ముడిసరుకులు మేనేజిమెంట్ వంపిణీ గతిగనట్టయితే బోధన్‌లోని ఫ్యాక్టరీని ఏడాదికి నాలుగుమాసాలు బదులు ఎనిమిది మాసాలు నడుపవచ్చునని ఈ సమాఖ్య భావించింది.

ఈ పరిశ్రమ నిర్వహణ స్థితిగతులను పరిశీలించి, దీనిని మెరుగు పరచడానికై తగు మార్గాలు సూచించడానికి నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని కమిటీ నిర్ణయించింది.

ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ ఎస్. వి గిరి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. హెచ్. కృష్ణారావు ఎన్నికైనారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, ఆగస్టు 20 — రాష్ట్ర ప్రజాపనులు, సమాచారాశాఖ మంత్రి డాక్టర్ ఎస్. చెన్నారెడ్డి ఈనెల 22 వ తేదీన నిజామాబాద్, ఆగస్టు 23వ తేదీన కాందూర్ వెడతారు.

ఆగస్టు 26 వ తేదీన ఆయన కాకులో కర్నూలు వెళ్ళి ఆ మరునాడు ఉదయం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రిణి శ్రీమతి టి ఎన్. సదాలక్ష్మి ఆగస్టు 24 వ తేదీన సూర్యపేట వెళతారు అదేరోజురాత్రి ఆమె తిరిగి హైదరాబాద్ వస్తారు.

శ్రీమతి సదాలక్ష్మి తిరిగి ఆగస్టు 27వ తేదీన విజయవాడ వస్తారు. ఆ రోజున పటమటలో మహిళా సంఘం గ్రంథాలయ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

అనంతరం జ్వాలపాలెంకూడా సందర్శించిన తరువాత ఆమె 29వ తేదీన హైదరాబాద్ చేరుకొంటారు.

గుడివాడ మునిసిపాలిటి

నోటిఫికేషన్

పన్నుల వసూలు చేయడానికి, గుడివాడ మునిసిపాలిటీ కమిషనర్ చే 5-9-63వ తేదీ సాయంత్రం 4-30 గంటలవరకు మునిసిపల్ ఆఫీసులో నీలం వేసిన పెండర్లు స్వీకరింపబడును, పెండర్ డాక్యుమెంట్లు గుడివాడ మునిసిపల్ ఆఫీసులో 2-9-63 వ తేదీ వరకు ఆఫీసు పని చేసే రోజులలో, పని చేసే గంటలలో మొదటి పనికి రు 5/- వంతున, మిగతా పనులకు ఒక్కొక్కదానికి రు 2/- వంతున విక్రయింపబడును. ఇతర సమాచారం ఆఫీసు పని చేసే సమయంలో మునిసిపల్ ఇంజినీర్ నుంచి పొందవచ్చును. ప్రతి పెండరుతోపాటు. ప్రతి పనికి నిర్దేశింపబడిన ఎర్నెస్ట్ సొమ్ము చెల్లించిన మునిసిపల్ రసీదు జతపరచాలి. పెండర్లు 5-9-63 వ తేదీన సాయంత్రం 4-45 గంటలకు తెరువబడును.

షెడ్యూలు

వరుస సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం రు.	ధరావతు చేయవలసిన మొత్తం రు.
1.	23 దుకాణాలతో డెయిలీ మార్కెట్‌కు ఒకటవ నెంబర్ బ్లాక్ నిర్మాణం	94,500/-	4,725/-
2.	పాపయ్య వీధిలోని మెటల్ రోడ్‌కు మెయిన్ రోడ్ నుంచి మురారివారి వీధి వరకు 19, 20 వార్డులలో మరమ్మతు చేయుట	2,150/-	108/-
3.	11 వ వార్డులో తుమ్మల శ్రీరామయ్య రోడ్‌కు ప్రత్యేక మరమ్మతులు	4,075/-	204/-
4.	5 వ వార్డులో కొండి రామస్వామి వీధిలో తిగల వెంకటాచారయ్య కాంపౌండ్‌కు ఉత్తరంగా మనుమిల్లివారి వీధివరకు రాతి గోడ నిర్మాణం	3,450/-	173/-
5.	7 వ వార్డులోని థియొసాఫికల్ సొసైటీ వీధికి బందరు మిల్లి రోడ్‌నుంచి మచిలీపట్నం రోడ్ క్రాసింగ్ వరకు మరమ్మతులు	2 100/-	105/-
6.	బేతవోలు బద్ధ శ్మశానవాటిక రోడ్లకు మెటలు వేయుట	2 850/-	143/-
7.	ఎస్ ఆర్. పి. పార్కు ఉత్తరవైపునుంచి రాజేంద్రనగర్ మెయిన్ వరకు మెటల్ రోడ్డు నిర్వహణ (అంచే) 10 వ వార్డులో శ్రీ రావి శోభనాద్రి చౌదరి ఇంటి ముందునుంచి బోయే రోడ్డు	1,850/-	93/-
8.	బేతవోలు చెరువు దక్షిణ గట్టున మెటలు వేయుట (అంచే) వసీరునుంచి మెయిన్ రోడ్ వరకు (హైస్కూల్ రోడ్)	7,500/-	375/
9.	వూడి గురవయ్య వీధికి మచిలీపట్నం మరియు ఏలూరు రోడ్లనుంచి 11 వ వార్డులోని తంగిరాయి డ్రెయిన్‌వరకు క్వారీ రబ్బిషు వేయుట	2 450/-	123/-
10.	12 వ వార్డులోని కొప్పలవెలమ వీధికి మెటల్ రోడ్డు వేయుట	2,100/-	105/-
11.	తుమ్మల చెరువు రోడ్డుకు బందరుమిల్